

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 12 జూన్ 2026 | వెల : 4/-




## రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల విస్తరణ ఆలస్యం

- రుతుపవనాల్లో చురుకుదనం లేకపోవడం వల్ల విస్తరణ ఆలస్యం
- రాగల 2 రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరించే అవకాశం
- ఉత్తర తెలంగాణలో ఇంకా మండుతున్న ఎండలు, వడగాల్పులు

హైదరాబాద్

తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ఈనెల 8 వ తేదీనే ప్రవేశించాయి. 2,3 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. అయితే అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. నైరుతి రుతుపవనాల్లో చురుకుదనం లేకపోవడం వల్ల విస్తరణ ఆలస్యం అవుతోంది. - మిగతా3లో

## 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యం



- హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి
- కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది
- దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలి
- దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే..
- ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నాం..

ఢిల్లీ

దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పైసలు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. - మిగతా3లో



## మధ్యవర్తిత్వం నాకు చాలా ఇష్టమైన విషయం


- న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- మధ్యవర్తిత్వం తనకు చాలా ఇష్టమైన విషయమని వెల్లడి
- దేశంలోని ప్రతి పట్టణం, వీధిలో ప్రజలకు మధ్యవర్తిత్వం అంటే ఏమిటో తెలుసన్న సీజేఐ



## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీన వార్తలు పూర్తిగా అవాస్తవం

- ఇండియా కూటమిని బలోపేతం చేసేందుకు టీఎంసీ, కాంగ్రెస్ నాయకత్వం మధ్య చర్చలు
- ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి బీజేపీలో చేర్చుకోవడం 'సీటు దొంగతనం' లాంటిది
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్

## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా అభివృద్ధి పథంలో భారత్



- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం
- పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరు
- వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుంది

## ఓటు చోరీ.. ఇప్పుడు సీటు చోరీ



- దేశాన్ని మోదీ సర్వనాశనం చేశారు
- ఆయన పాలనలో అన్ని వర్గాలకు కష్టాలే మిగులుతున్నాయి
- పెండింగ్ కేసులు లేవు. బీజేపీ చేసిన చిన్న అభ్యంతరం ఆధారంగా ఈసీ ఆమె నామినేషన్‌ను రద్దు చేసింది
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## విద్యానాణ్యత మెరుగుదలపై స్పెషల్ ఫోకస్




- డీఈఓలకు కీలక ఆదేశాలు..
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును (ఎన్‌రోల్‌మెంట్) పెంచాలి
- పాఠశాలలు పున:ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- విద్యార్థుల అభ్యాస ఫలితాలు, విద్యా నాణ్యత మెరుగుదలకు అన్ని పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు నిర్వహించాలి
- ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత ఉండకూడదు

హైదరాబాద్

డీఈఓలకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును (ఎన్‌రోల్ మెంట్) పెంచాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్.. డీఈఓలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలలు పున:ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, విద్యా నాణ్యత మెరుగుదలకు అన్ని పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాల మౌలిక - మిగతా3లో



## ఇది యుద్ధాల కాలం కాదు

- చర్చలు, దౌత్యమే సమస్యల పరిష్కారానికి సరైన మార్గం
- యుద్ధాలు, ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- బల్గేరియా పర్యటనలో పలువురు ఉన్నత నాయకులతో సమావేశం
- భారత్-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అంగీకరించిన ఇరుదేశాలు

## ప్రధాని నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి



- పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యాను
- ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్
- అన్నదాతలను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ
- పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యానని ఆవేదన

హైదరాబాద్

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్? జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. రైతు సమ్మేళనంలో బండి సంజయ్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యానని తెలిపారు. 20 సంవత్సరాల్లో ఎప్పుడూ తనకు జ్వరం రాలేదని, షుగర్, బీపీ లేదని గుర్తు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే తనకు స్ఫూర్తి ని తెలియజేశారు. ప్రస్తుతం భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయిందని బండి సంజయ్ - మిగతా3లో

## భారత్, అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలు

- ట్రంప్ పోస్టుపై స్పందించిన మోదీ
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పోస్టుపై స్పందించిన ప్రధాని మోదీ
- భారత్-అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని మోదీ వ్యాఖ్య



## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా

# అభివృద్ధి పథంలో భారత్

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నప్పటికీ, భారత్ అభివృద్ధి పథంలో బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడానికి కేంద్రం, రాష్ట్రాలు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత, మహిళల సాధికారత ఎంతో కీలకమన్న మోదీ, దేశ ప్రగతి ప్రస్థానంలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం దిల్లీలో జరిగింది. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరయ్యారు. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 విజన్‌లో భాగంగా ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర మానవాభివృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేందుకు వీలుగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని గుర్తుచేశారు. ఈ ఒప్పందాలు దేశంలోని మీవీజులకు మంచి



అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పోటీతత్వాన్ని పెంచుకుంటూ గ్లోబల్ మార్కెట్లకు సిద్ధం కావడానికి తోడ్పడతాయని వివరించారు. మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసి, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు నడిపించేలా రాష్ట్రాలు వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనమంతా కలిసి పని చేస్తున్నామని, వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడంలో కేంద్రం, రాష్ట్రాల సమష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కలిసి పనిచేయడానికి నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రధాని ప్రసంగానికి సంబంధించిన వివరాలను నీతి ఆయోగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

వికసిత్ భారత్ దార్శనికత దిశగా రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, కలిసి పనిచేయడానికి వీలుగా, సహకారానికి ఒక వేదికగా నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదు. రాష్ట్రాల మధ్య పరస్పర చర్యలకు సహకారం, చర్చలు, పంచుకోవడం మార్గదర్శకంగా ఉండాలి. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మేమంతా కలిసి పనిచేస్తున్నాము.

దేశంలో యువత ఒక చారిత్రక అవకాశం అన్న మోదీ, వారిని ఎంతమాత్రం కోల్పోకూడదని అన్నారు. నాణ్యమైన విద్య, డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా భారతీయ యువతకు సరైన వాతావరణాన్ని సృష్టించడం మన ప్రాధాన్యంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ వైపు ప్రయాణంలో సాధికారత సాధించిన యువతే ప్రధాన చోదక శక్తిగా ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధే వికసిత్ భారత్ దార్శనికతకు మూలస్తంభం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవసాయం, స్టార్టప్‌లు, సైన్స్, ఇన్నోవేషన్ సహా అన్ని రంగాల్లో నారీ శక్తి తన వంతు కృషి చేస్తోందని ఆయన గుర్తు చేశారు.

# మధ్యవర్తిత్వం నాకు చాలా ఇష్టమైన విషయం

భారత న్యాయవ్యవస్థ మధ్యవర్తిత్వాన్ని కేవలం ఒక ప్రత్యామ్నాయంగానే కాకుండా, ఒక పటిష్టమైన వివాద పరిష్కార యంత్రాంగంగా ప్రోత్సహిస్తోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మధ్యవర్తిత్వం తనకు చాలా ఇష్టమైన విషయమని పేర్కొన్నారు. అందుకే సుప్రీంకోర్టు లీగల్ సర్వీస్ కమిటీ (ఎస్‌సీఎల్ఎస్‌సీ) శిక్షణ పొందిన మధ్యవర్తులతో ఒక పెద్ద బృందాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. లండన్‌లోని భారత హైకమిషన్ నిర్వహించిన ఒక ప్యానెల్ చర్చ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**‘దేశంలోని అందరికీ మధ్యవర్తిత్వం అంటే ఏంటో తెలుసు’**

భారతదేశంలోని ప్రతి పట్టణంలో, ప్రతి వీధిలోని ప్రజలకు మధ్యవర్తిత్వం అంటే ఏమిటో తెలుసని తాను గర్వంగా చెప్పగలనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అలాగే భారత్‌లో మధ్యవర్తిత్వం పరిణామ క్రమాన్ని, దాన్ని ప్రోత్సహించడంలో న్యాయవ్యవస్థ పాత్రను వివరించారు. మధ్యవర్తిత్వ చట్టం- 2023 అమల్లోకి రాకముందు న్యాయస్థానాలు మధ్యవర్తిత్వాన్ని ఒక పటిష్టమైన వివాద పరిష్కార యంత్రాంగంగా చురుకుగా ప్రోత్సహించాయని చెప్పారు. 2004లో హైకోర్టు న్యాయమూర్తిగా తన తొలి అనుభవాలను పంచుకున్నారు. ట్రయల్ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు స్థాయిలలో మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని ఆయన ప్రముఖంగా గుర్తు చేశారు.

మధ్యవర్తిత్వ చట్టం- 2023 అనేది దశాబ్దాలుగా పరిణామం చెందిన చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా సృష్టించిన ఒక వ్యవస్థకు పరాకాష్టగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. ఈ క్రమంలో మధ్యవర్తిత్వ సామర్థ్యాన్ని



పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన న్యాయపరమైన కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్ర న్యాయ అకాడమీల ద్వారా మధ్యవర్తులకు తప్పనిసరి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే పరస్పర అంగీకారంతో కూడిన వివాద పరిష్కార యంత్రాంగాలపై పౌరులకు అవగాహన కల్పించడంలో జాతీయ న్యాయ సేవల అథారిటీ, లోక్ అదాలత్‌ల పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఆర్బిట్రేషన్ కంటే మధ్యవర్తిత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ రెండు యంత్రాంగాలకు న్యాయవ్యవస్థలో ముఖ్యమైన పాత్ర ఉందన్నారు.

**‘మధ్యవర్తిత్వం మంచిది, వేగవంతమైనది’**

“నేను ఆర్బిట్రేషన్‌ను నిరుత్సాహపరచను. దేశాల మధ్య పెరుగుతున్న వాణిజ్య సంబంధాలు అనివార్యంగా వివాదాలను సృష్టిస్తాయి. అయితే మధ్యవర్తిత్వం మంచిది, వేగవంతమైనది. వాణిజ్య సంబంధాలను కాపాడగల సామర్థ్యం ఉన్నందున అన్ని పక్షాలు మొదట మధ్యవర్తిత్వం ద్వారానే విభేదాలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి. ఆర్బిట్రేషన్‌లో ఒక తీర్పు వెలువడిన వెంటనే తరచుగా తదుపరి వ్యాజ్యానికి నాంది పలుకుతుంది. మధ్యవర్తిత్వంలో ఒకసారి ప్రక్రియ విజయవంతంగా ముగిసిన తర్వాత అది వివాదానికి ముగింపు పలుకుతుంది. మధ్యవర్తిత్వానికి, ఆర్బిట్రేషన్‌కు మధ్య ఉన్న వ్యత్యాసం ఇదే.” అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

**భారత హైకమిషన్‌లో చర్చ**

లండన్‌లోని భారత హైకమిషన్ బుధవారం ‘టెక్నాలజీ అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ మీడియేషన్’ అనే అంశంపై ఒక ఉన్నత స్థాయి ప్యానెల్ చర్చను నిర్వహించింది. ఈ చర్చలో భారత్, యూకేలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ ప్యానెల్ చర్చలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు యూకే సుప్రీంకోర్టు న్యాయమూర్తి లార్డ్ హ్యాంబ్లెన్ ఆఫ్ కెర్సీ కూడా పాల్గొన్నారు. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ బార్ కౌన్సిల్ అధ్యక్షురాలు కిర్స్టీ బ్రిమెలో కేసీ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ లా సొసైటీ ఉపాధ్యక్షుడు బ్రెట్ డిక్సన్ సైతం ఈ చర్చకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లండన్‌లో భారత్ హై కమిషనర్ కుమారన్ పీ ప్రారంభోపన్యాసం చేశారు. సుప్రీంకోర్టు అడ్వకేట్ తన్వీ దుబే ఈ చర్చకు మధ్యవర్తిత్వం వహించారు. గతంలోనూ ఓ కార్యక్రమంలో మధ్యవర్తిత్వం గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. మధ్యవర్తిత్వ చట్టం బలహీనతకు సంకేతం కాదని, దాని అత్యున్నత పరిణామమని స్పష్టం చేశారు. కోర్టులు కేవలం విచారణకు మాత్రమే కాకుండా వివాద పరిష్కారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ కేసులు తగ్గడంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను తెలియజేశారు, సుప్రీంకోర్టు స్థాయిలో మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఇది యుద్ధాల కాలం కాదు

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్రిక్తతల పరిష్కారానికి చర్చలు, దౌత్యమే సరైన మార్గమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పునరుద్ఘాటించారు. ‘ఇది యుద్ధాల యుగం కాదు’ అని ఆయన స్పష్టం చేశారు. యుద్ధాలు, ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. బల్గేరియా పర్యటనలో భాగంగా ఆ దేశ విదేశాంగ మంత్రి వెలిస్లావా పెట్రోవా-చమోవాతో సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రపంచం అత్యంత అస్థిర, అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన పేర్కొన్నారు.

ఒకవైపు యుద్ధాలు, మరోవైపు ఆర్థిక భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు, మహమ్మారి ప్రభావాలు, ఉగ్రవాద ముప్పులు ప్రపంచ వ్యవస్థను సవాలు చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచ ఆర్థిక భద్రత, సముద్ర వాణిజ్య రక్షణ, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలు, ఉగ్రవాద నిర్మూలనపై భారత్ స్పష్టమైన, దృఢమైన వైఖరిని ఆయన వెల్లడించారు.

**అధ్యక్షుడు, నాయకులతో సమావేశం**

ఈ సందర్భంగా బల్గేరియా అధ్యక్షుడు రూమెన్ రాదేవ్?తో సహా పలువురు ఉన్నత నాయకులతో జైశంకర్ సమావేశమయ్యారు?. ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్య, పెట్టుబడి అవకాశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. భారత్ ఎల్లప్పుడూ గ్లోబల్ సౌత్ దేశాల సంక్షేమాన్ని కాంక్షిస్తోందని, ఆయా దేశాల ఇబ్బందులను అంతర్జాతీయ వేదికలపై నిరంతరం లేవనెత్తుతుందని చెప్పారు. ఇంధనం, ఆహారం, ఎరువుల సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం ప్రపంచ దేశాల కనీస బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

“ఈ అంశాలన్నింటిపై భారతదేశానికి స్పష్టమైన వైఖరి ఉంది. ఇది యుద్ధాల యుగం కాదని మేము విశ్వసిస్తున్నాం. వివాదాలు, సంఘర్షణలకు చర్చలు, దౌత్యం మాత్రమే ఏకైక




పరిష్కారం. ఆర్థికపరమైన నష్టాలను తగ్గించాలంటే వాణిజ్య సరఫరా మరింత స్థిరంగా, వైవిధ్యభరితంగా మార్చుకోవాలి. సముద్ర వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం అత్యంత ముఖ్యం.”

**మరింత బలోపేతంగా భాగస్వామ్యం**

కాగా భారత్?-బల్గేరియా సంబంధాలపై పూర్తి స్థాయిలో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. ముఖ్యంగా భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) చర్చలు, వ్యూహాత్మక, రక్షణ భాగస్వామ్యం, సమగ్ర మొబిలిటీ సహకార వ్యవస్థ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కొత్త సహకార అవకాశాలను అన్వేషించినట్లు వెల్లడించారు. భారత్-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పలు కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఉగ్రవాదంపై జైశంకర్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనైనా, ఏ కారణంతోనైనా సమర్థించలేమని చెప్పారు. ఉగ్రవాద నిర్మూలన విషయంలో ప్రపంచ దేశాలన్నీ ఎటువంటి మినహాయింపులు లేకుండా ‘జీరో టాలరెన్స్’ విధానాన్ని అవలంబించాలన్నారు. ఈ విషయంలో భారత్, బల్గేరియా దేశాల మధ్య సంపూర్ణమైన ఒకే రకమైన దృక్పథం ఉందన్నారు.

ఇదిలా ఉండగా బల్గేరియా పర్యటన అనంతరం జైశంకర్ ఫిన్లాండ్‌కు వెళ్లనున్నారు. జూన్ 11న అక్కడ జరిగే 14 కుల్తారంటా చర్చల్లో ఆయన పాల్గొంటారు. ఈ ఏడాది ‘పరివర్తనలో ఉన్న ప్రపంచం - ప్రాంతీయ, స్థానిక దృక్పథాలు’ అనే అంశంపై ఈ చర్చలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఫిన్లాండ్ విదేశాంగ మంత్రితో పాటు పలువురు ఉన్నత నాయకులతో కూడా ఆయన సమావేశం కానున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**ఇండోనేసియా విదేశాంగ మంత్రితో చర్చలు**

ఇటీవల రక్షణ, భద్రత, సముద్రయానం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఔషధాలు, ఆహార భద్రత, పర్యాటకం, విద్య సాంస్కృతిక సహకారం వంటి అంశాలపై ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనోతో విస్తృతమైన చర్చలు జరపనున్నానని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. గతంలో తాను ఇండోనేసియా అధ్యక్షుడు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలిసినప్పుడు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేయడంపై ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎంతో విలువైనదిగా భావించానని చెప్పారు. ఆ పర్యటనలో ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో మధ్య చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయని వెల్లడించారు.

## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీన వార్తలు పూర్తిగా అవాస్తవం

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు చేపట్టనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ గురువారం ప్రకటించారు. ఇవి జూన్ నెలాఖరులో ప్రారంభమై, 2-3 నెలల పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కానుందని వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను తిరస్కరించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి బీజేపీలో చేర్చుకోవడం ‘సీటు దొంగతనం’ లాంటిదని విమర్శించారు. కాంగ్రెస్ కమిటీ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. “ఈ రోజు జరిగిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ అంశంపై కూలంకషంగా చర్చించాం. రాజ్యసభలో మెజారిటీని సాధించడానికి వారు అనుసరిస్తున్న విధానం ఇది. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి, వారిని బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారు. ఇది కేవలం ఓట్ల చోరీ మాత్రమే కాదు, ఏకంగా సీట్ల చోరీ. దీనిపై మేం న్యాయపరంగానూ, రాజకీయంగానూ పోరాడుతాం. అలాగే, దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభంపై కూడా మా సమావేశంలో చర్చించాం. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు, కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. అలాగే, దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. ఎంఎస్ఎంఈ రంగం పూర్తిగా దెబ్బతింది. యువత తమ భవిష్యత్తు గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.”

మరోవైపు ఝార్ఖండ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాత్రం బీజేపీ కార్పొరేట్ అభ్యర్థి నామినేషన్ పత్రాల్లో ఆయన పేరును సరిగా ప్రస్తావించకపోయినా రిటర్నింగ్? అధికారి ఆమోదించారని కె.సి.వేణుగోపాల్? గుర్తు చేశారు. అంతేకాదు, రెండు కాలమ్‌లు నింపకపోయినా, అది తప్పుల తడకగా ఉన్నా దాన్ని ఆమోదించారని ఆరోపించారు. ఎలాంటి కారణాలు లేకుండానే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఏకపక్షంగా తిరస్కరించారని మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యం ఎంత దయనీయ స్థితిలో ఉందో ఇది చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై సమావేశంలో లోతుగా చర్చించామన్నారు.

## ఓటు చోరీ.. ఇప్పుడు సీటు చోరీ



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. దేశాన్ని మోదీ సర్వనాశనం చేశారని చెప్పారు. ఆయన పాలనలో అన్ని వర్గాలకు కష్టాలే మిగులుతున్నాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని మోదీ సర్కార్ ఖూనీ చేస్తోందని చెప్పారు. అలాగే, కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షీ నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన విషయంపై రాహుల్ స్పందిస్తూ.. “ఓటు చోరీ, సర్కార్ చోరీ తర్వాత బీజేపీ-ఈసీ జుగల్‌బందీ, సీటు చోరీతో పోటీ మొదలుకాకముందే ముగించేసింది. ఇటీవలి రాజ్యసభ ఎన్నికల్లో ఏం జరిగిందో చూడండి. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ ప్రతి పత్రాన్ని సమర్పించారు. పెండింగ్ కేసులు లేవు. బీజేపీ చేసిన చిన్న అభ్యంతరం ఆధారంగా ఈసీ ఆమె నామినేషన్‌ను రద్దు చేసింది. బీజేపీ మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థి పరిమల్ నత్వానీ దరఖాస్తు పత్రంలో తన పేరునే తప్పుగా రాశారు. తప్పనిసరిగా వెల్లడించాల్సిన ఎన్నో వివరాలు ఇవ్వలేదు. వాటన్నింటినీ సరిచేసుకునేందుకు ఈసీ ఆయనకు గడువు పొడిగించింది. ఒకరిని కనీసం విచారణ కూడా లేకుండానే అనర్హురాలిగా ప్రకటించారు. మరొకరికి మాత్రం నిబంధనలు పాటించకపోయినా ప్రోత్సాహం లభించింది. కాంగ్రెస్ నేతలు కలుస్తామని చెప్పినప్పుడు ఈసీ మొదట మమ్మల్ని తప్పించుకునే ప్రయత్నం చేసింది. చివరకు సమావేశం జరిగినప్పుడు, వారు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇలాంటివి ఇంకా ఎక్కువగా కనిపిస్తాయి. ఎందుకంటే బీజేపీకి ఎన్నికల్లో గెలవడం కంటే, ఎన్నికల ప్రక్రియను తమకు అనుకూలంగా మార్చుకోవడం చాలా సులభం” అని అన్నారు.

## ‘భారత్, అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలు’

భారత రాజకీయ చరిత్రలో వరుసగా ఎన్నికై అత్యధిక కాలం ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నాయకుడిగా రికార్డు సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? పంపిన అభినందన సందేశానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-అమెరికా మధ్య ఉన్న సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**ట్రంప్‌నకు మోదీ ధన్యవాదాలు**

సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించిన ప్రధాని మోదీ, ట్రంప్ పంపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు ఇరు దేశాలకు మాత్రమే కాకుండా ప్రపంచ శ్రేయస్సుకు కూడా కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించి, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు కలిసి పనిచేయాలని మోదీ ఆకాంక్షించారు.

**ఇథియోపియా ప్రధానికి మోదీ కృతజ్ఞతలు**

ఇథియోపియా ప్రధానమంత్రి అబియ్ అహ్మద్ అలీ పంపిన శుభాకాంక్షలకూ మోదీ స్పందించారు. గత ఏడాది ఇథియోపియాలో జరిగిన సమావేశాన్ని గుర్తు చేసుకుంటూ, రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. భారత్, ఇథియోపియా ప్రజలతో పాటు గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని మోదీ పేర్కొన్నారు. అబియ్ అహ్మద్ అలీ తన సందేశంలో మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, మూడు వరుస ప్రజాస్వామ్య ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకుడిగా ఆయన ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు. పేదరిక నిర్మూలన, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల విస్తరణ, భారీ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధిలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను కొనియాడారు.

**టిమ్ కుక్ ప్రత్యేక సందేశం**

యాపిల్ సంస్థ సీఈఓ టిమ్? కుక్? కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. భారత చరిత్రలో ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగుతున్న నాయకుడిగా నిలవడం విశేషమని పేర్కొన్నారు. అలాగే ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రశంసించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచే కొత్త ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో భారత ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని టిమ్ కుక్ అభిప్రాయపడ్డారు.

**మాల్దీవుల అధ్యక్షుడి శుభాకాంక్షలు**

మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ, భారత్-మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ముయిజ్జు తన సందేశంలో పరస్పర గౌరవం, సార్వభౌమ సమానత్వం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా భారత్‌తో సహకారాన్ని మరింత విస్తరించాలని మాల్దీవులు కోరుకుంటున్నట్లు తెలిపారు.

# బండికి బ్రేకులు..

**కరీంనగర్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ దూరంగా ఉండబోతున్నారా? ఈసారి ప్రచారంలో పాల్గొనే అవకాశం లేదా? గత ఎన్నికల్లో పార్టీ కార్పొరేటర్స్ గెలుపులో కీలకంగా వ్యవహరించారని పేరున్న బండి ఇప్పుడెందుకు దూరం అవుతారు? పార్టీలో అసలా చర్చ ఎందుకు జరుగుతోంది? అది బండి వ్యక్తిగతమా లేక పార్టీ నిర్ణయమా? తెలంగాణలో పదవీ కాలం ముగిసిన మున్సిపల్ కార్పొరేషన్స్‌కు, గత ఎన్నికల టైంలో వివిధ కారణాలతో ఆగిన మరికొన్ని మున్సిపాలిటీలకు త్వరలోనే ఎలక్షన్స్ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అన్ని పార్టీలు అందుకు సన్నద్ధం అవుతున్నాయి. ఆ దిశగా కమలం పార్టీ కూడా గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టింది. పాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్‌లు, వరంగల్ , ఖమ్మం మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతాయి. గత ఎన్నికలలో బీజేపీ గ్రేటర్ పరిధిలో, వరంగల్ లో చెప్పుకోతగ్గ సీట్లే గెలుచుకుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎవరూ ఊహించనన్ని సీట్లు సాధించింది. అప్పట్లో పార్టీ ఆ స్థాయిలో పనితీరు కనబరచడానికి కారణం నాడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ చేసిన ప్రచారం ఆయన ప్రసంగాలేనన్న అభిప్రాయం స్థానిక కేడర్‌లో ఉంది. బండి పార్టీలో జోష్ తీసుకురావడంతోపాటు ప్రజలను పార్టీ



వైపు ఆకర్షించగలిగారన్నది వాళ్ల మాట. ఆ తర్వాత జరిగిన వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీ మంచి పెర్ఫార్మెన్స్ చూపించింది. అది కూడా బండి సంజయ్ వల్లనే అనే మాట పార్టీలో ఉంది. మళ్ళీ ఇప్పుడు ఈ రెండు ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి. దీంతో బండి సంజయ్ రోల్ ఏంటన్న చర్చ మొదలైంది. ఆ మధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌ను గెల్చుకుంది బీజేపీ. నెక్స్ట్ మా టార్గెట్ జీహెచ్ఎంసీ అని అప్పుడే అన్నారు బండి సంజయ్. కానీ? ఇప్పుడు మాత్రం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆయన ప్రచారంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.గత ఎన్నికల టైమ్‌లో బండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు కాబట్టి? అంతటా తిరిగే అవకాశం ఉండేది. కానీ? ఇప్పుడు ఆ ఛాన్స్‌లేదు. పైగా గ్రేటర్ పరిధిలో బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు ఈ పరిధిలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ లెక్కలన్నిటినీ చూసుకుంటే?.ఈసారి బండి సంజయ్ ఇక్కడ ప్రచారం చేయకపోవచ్చన్న అంచనాలున్నాయి. అలాగే ఇక్కడి నేతలు కొందరికి, ఆయనకు మధ్య గ్యాప్ కూడా ఉందని చెప్పుకుంటున్నారు. ఇలాంటి రకరకాల కారణాలతో బండి సంజయ్ కూడా వ్యక్తిగతంగా గ్రేటర్‌లో ప్రచారంపై ఆసక్తిగా లేరని తెలుస్తోంది. అయితే హైదరాబాద్‌ని వదిలేసినా వరంగల్‌లో ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. పార్టీ పెద్దలకు కూడా ఇదే విషయం చెప్పినట్టు తెలిసింది. వరంగల్ ఇన్చార్జ్‌గా తీసుకొని పని చేస్తే తృప్తి అయినా ఉంటుందని కేంద్ర మంత్రి భావిస్తున్నట్టు సమాచారం. దీంతో పార్టీ పెద్దలు ఆయనకు ఎక్కడ బాధ్యతలు అప్పగిస్తారోనని ఆసక్తిగా చూస్తోంది కేడర్.

# వడివడిగా ఫ్యూచర్ సిటీ అడుగులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజధాని హైదరాబాద్ భౌగోళిక, ఆర్థిక రూపురేఖలను సమూలంగా మార్చేసేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో ఒక చారిత్రాత్మక మైలురాయి ఆవిష్కృతం కాబోతోంది. ఈ మెగా గ్రీన్‌ఫీల్డ్ నగర అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ శాశ్వత కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో నిర్మించిన ఈ అత్యాధునిక అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ప్రారంభించి, ఇక్కడి నుంచే ఫ్యూచర్ సిటీ పనుల వేగాన్ని పరుగులు పెట్టించబోతున్నారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవ వేదికగానే తెలంగాణ పారిశ్రామిక రంగాన్ని గ్లోబల్ మ్యాప్‌లో నిలబెట్టే ఒక అంతర్జాతీయ స్థాయి కీలక ఒప్పందం కూడా జరిగింది. దాదాపు 765 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ నయా నగరానికి సంబంధించి వరల్డ్-క్లాస్ సమగ్ర మాస్టర్ ప్లాన్ ను రూపొందించే బాధ్యతను సింగపూర్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ డిపి ఆర్కిటెక్ట్స్ కు ప్రభుత్వం అప్పగించింది. గ్లోబల్ టెండర్లలో పాల్గొన్న ఆరు దిగ్గజ సంస్థల్లో అత్యంత తక్కువ బిడ్ తో నిలిచిన ఈ సింగపూర్ సంస్థకు, వేదికపైనే సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా 'వర్క్ ఆర్డర్' లేఖను అందజేశారు. రాబోయే తొమ్మిది నెలల కాలంలో ఈ గ్లోబల్ కన్సల్టెంట్ ఫ్యూచర్ సిటీ సమగ్ర బ్లూప్రింట్‌ను సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఫ్యూచర్ సిటీ జోన్ డెవలప్ మెంట్ పరిధిలో మొదటి విడతగా దాదాపు 30,000 ఎకరాల ప్రధాన జోన్‌పై అధికారులు దృష్టి సారించారు. ఇందులో దాదాపు 13,000 ఎకరాలను 'ప్రయారిటీ డెవలప్‌మెంట్ జోన్' గా గుర్తించి, వివిధ రంగాలకు చెందిన గ్లోబల్ క్లస్టర్లను ఇక్కడ విభజించారు. కొత్త ఆఫీస్ కేంద్రంగానే వీటికి సంబంధించిన పనులు సాగనున్నాయి. ఈ ప్రణాళిక ప్రకారం.. ఫ్యూచర్ సిటీలో 4,000 ఎకరాల్లో లైఫ్ సైన్సెస్ హబ్, 403 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , 2,177 ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ ఁ అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్, 1,976 ఎకరాల్లో



ఎలక్ట్రిక్ వెహికల్ పార్క్, 313 ఎకరాల్లో గ్లోబల్ డేటా సెంటర్ హబ్, 594 ఎకరాల్లో హెల్త్ సిటీ, 255 ఎకరాల్లో ఎడ్యుకేషన్ జోన్ , 2,477 ఎకరాల్లో అత్యాధునిక రెసిడెన్షియల్ జోన్‌లను నిర్మించబోతున్నారు. నగరంలో అస్తవ్యస్తంగా పెరుగుతున్న అర్బనైజేషన్ ఒత్తిడిని తగ్గించేందుకు, ఈ ఫ్యూచర్ సిటీని పర్యావరణహితంగా, భారతదేశంలోనే మొట్టమొదటి 'నెట్-జీరో స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దుతున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా దాదాపు 15,000 ఎకరాల అటవీ ప్రాంతాన్ని సహజసిద్ధంగా కాపాడుకుంటూనే ఇకో-టూరిజం జోన్లను డిజైన్ చేస్తున్నారు. కాలుష్య రహిత సూత్రాల ఆధారంగా డాక్టర్ రెండీస్, భారత్ బయోటెక్, హెటెరో, ఎంఎస్ఎన్, అరబిందో వంటి ప్రముఖ ఫార్మా దిగ్గజాలు ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నాయి. వీటికి తోడు అమెజాన్, హైపర్‌వాల్ట్, కంట్రోల్ ఎస్ వంటి అంతర్జాతీయ సంస్థల మెగా డేటా సెంటర్లు, ఇప్పటికే పనులు ప్రారంభించుకున్న 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' శాశ్వత క్యాంపస్, దాదాపు 50 ఎకరాల్లో నిర్మించబోయే లెదర్ ఇండస్ట్రీ స్కిల్ యూనివర్సిటీ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కొత్త క్యాంపస్ పనులను కూడా ఈ కొత్త అథారిటీ కార్యాలయం నుంచే వేగవంతం చేయనున్నారు. రావిర్యాల్ నుండి రీజనల్ రింగ్ రోడ్ లోని ఆమన్ గల్ వరకు దాదాపు రూ.4,621 కోట్లతో మెట్రో కనెక్టివిటీ కలిగిన 'రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్' ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి కూడా పునాది పడనుంది.

# దడ పుట్టించిన తొలి వర్షం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరవాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు రాష్ట్రాన్ని తాకాయి. ఎండ తీవ్రతతో అల్లాడిపోయిన భాగ్యనగరానికి తొలకరి పలకరింపు ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందని భావించినప్పటికీ.. ఈ వాన మాత్రం సున్నితంగా, ఆనందంగా డాన్సులు వేసేలా లేదు. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఉగ్రరూపం దాల్చి నగరవాసులను ఒక్కసారిగా దడదడలాడించింది. మంగళవారం సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా అంధకారమయమై, ఒక భారీ ఉరుముల, మెరుపుల వర్షం నగరంలోకి ప్రవేశించడంతో వాతావరణం క్షణాల్లో మారిపోయింది. వాతావరణ పరిశీలకుల హెచ్చరికల ప్రకారం.. అమీన్‌పూర్, పటాన్‌చెరు, బాచుపల్లి మీదుగా అంచెలంచెలుగా విస్తరించిన ఈ భారీ మేఘాల గుంపు, గంటల వ్యవధిలోనే హైదరాబాద్ మహా నగరాన్ని పూర్తిగా చుట్టేసింది. పశ్చిమ, మధ్య హైదరాబాద్ పరిధిలోని ఐటీ కారిడార్‌తో పాటు దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉరుముల గర్జనలతో కూడిన కుండపోత వాన కురిసింది. కేవలం గంట వ్యవధిలోనే కొన్ని ప్రాంతాల్లో 40 మి.మీ నుండి 50 మి.మీ వరకు వర్షపాతం నమోదు కావడంతో.. నగర రహదారులు చూస్తుండగానే చెరువులను తలపించాయి. కార్యాలయాలు ముగించుకుని ఇళ్లకు తిరుగు ప్రయాణమైన వేలాది మంది ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఈ ఆకస్మిక వాన దెబ్బకు తడిసి ముద్దయ్యారు. ఈ భారీ వర్షం కారణంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయింది. ముఖ్యంగా మాధాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్, బంజారాహిల్స్, పంజాగుట్ట వంటి రద్దీ ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రోడ్లపై చేరిన మోకాల్లోతు నీరు, లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన



రహదారుల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వానకు తోడు నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడటం, విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడం సమస్య తీవ్రతను మరింత పెంచిందినగరంలో తలెత్తిన ఈ ట్రాఫిక్ గందరగోళాన్ని చక్కదిద్దడానికి హైదరాబాద్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు. జీహెచ్ఎంసీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బందితో కలిసి రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను ముమ్మరం చేశారు. వాహనదారులకు సోషల్ మీడియా ద్వారా నిరంతరం అలర్ట్‌లు జారీ చేశారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, వీలైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ శాఖ నగరవాసులకు కొన్ని కీలక సూచనలు చేసింది. వర్షం పడుతున్న సమయంలో రోడ్లపై ప్రయాణించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. రోడ్లు జారే ప్రమాదం ఉన్నందున వాహనాల వేగాన్ని తగ్గించి, ముందు వెళ్లే వాహనానికి తగినంత దూరం పాటించాలి. ముఖ్యంగా బైక్ నడిపేవారు ఓవర్ టేక్‌లు చేయవద్దని, భారీ ఈదురుగాలులు వీస్తున్నందున చెట్ల కింద, పాత గోడల పక్కన వాహనాలను ఆపకూడదు అని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని, రాబోయే రోజుల్లో రుతుపవనాలు మరింత బలపడనున్నం దున ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని స్పష్టం చేశారు.

## విద్యానాణ్యత మెరుగుదలపై స్పెషల్ ఫోకస్..

-మొదటిపేజీ తరువాయి

సదుపాయాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా నిర్వహించాలని నవీన్ నికోలాస్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం బలోపేతం చేయడంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశించారు. యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర విద్యార్థుల హక్కుల పంపిణీని సకాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, తయారీ, వడ్డింపు ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని నవీన్ నికోలాస్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ూూూాజ) సభ్యులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల సంవత్సరంగా మార్చేందుకు సమష్టి కృషి, నిబద్ధతతో పనిచేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ సూచించారు.

## 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కులసర్వే (ాజుజుజ్రూజ) వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు.

**'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలి..**

దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. కులాల మధ్య గోడలు కూల్చేందుకే ప్రతి నియోజకవర్గంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు.

**ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నాం..**

టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి

-మొదటిపేజీ తరువాయి

ఆవేదన వ్యక్తం చేశారు. రోగానికి కారకులం మనమేనని, నివారించగలిగేది మనమేనని అన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు, మూడు సంవత్సరాలు లాభాలు రాకపోయినా, ఆ తరువాత రైతన్నలు కోటీశ్వరులవుతారని స్పష్టం చేశారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, అన్నదాతలు ఇది గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. "ప్రకృతి వ్యవసాయానికి కేంద్రం రూ.4 వేల ప్రోత్సాహకం ఇస్తుంది. ప్రకృతి వ్యవసాయం చేసి సెల్ఫీ పంపిన రైతులను సన్మానిస్తా. జాతీయ కృషి యోజనకు కేంద్రం రూ.2400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయానికి ఎకరానికి రూ.4 వేల ప్రోత్సాహం ఇస్తోంది. కోటి మంది లక్ష్యంగా 30 వేల క్లస్టర్లు 30 లక్షల మంది రైతులకు శిక్షణ"

**యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం**

ముందుగా సేంద్రీయ సాగు చేసే రైతులు కోటీశ్వరులు కావొచ్చని, బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నామని బండి సంజయ్? తెలిపారు. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరమని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25,000 మంది అన్నదాతలను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**అందుకే మేక్ ఇన్ ఇండియా**

ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తామని రైతులకు బండి భరోసా ఇచ్చారు. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి బంగారం, ఆయిల్, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నామని అన్నారు. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వెల్లడించారు. "హైదరాబాద్‌లో మామిడి పళ్లు తిని ఇద్దరు చనిపోయాను. ప్రస్తుతం మామిడి పళ్లు తినే పరిస్థితి లేదు. మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్?లో పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యాను. 20 ఏళ్లుగా నాకు ఎలాంటి జ్వరం, దగ్గు, బీపీ లేదు. రోగానికి కారకులం మనమే. నివారణ చేసేది కూడా మనమే"

## రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల విస్తరణ ఆలస్యం

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికి దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల వరకు మాత్రమే రుతుపవనాలు విస్తరించాయి. రాగల 2 రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

**భిన్న వాతావరణ పరిస్థితులు**


నైరుతి వచ్చినా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండగా.. ఉత్తర తెలంగాణలో ఇంకా ఎండలు మండుతున్నాయి. వడగాల్పులు ప్రభావం కూడా అధికంగానే ఉంది. రుతుపవనాల విస్తరణలో జాప్యమే ఇందుకు కారణం. విస్తరణ పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. నైరుతి ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజుల క్రితం హైదరాబాద్ పరిధిలో భారీ వర్షం పడింది. ఇవాళ నాగర్‌కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. అయితే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఇవాళ, రేపు వడగాల్పుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రుతుపవనాల విస్తరణలో ఆలస్యానికి ఎల్‌నినో ప్రభావంతో పాటు మందకోడిగా సాగడం కారణమని వాతావరణశాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. కేరళలో ప్రవేశించిన తొలిరోజుల్లో కొద్దిగా నెమ్మదించి, అనంతరం పుంజుకున్నాయని చెప్పారు. అయితే ఈ విస్తరణలో ఆలస్యం, వర్షపాతంపై ప్రభావం చూపే అవకాశం లేదని చెప్పారు. ఈ సంవత్సరం ఎల్?నినో ప్రభావం కచ్చితంగా ఉంటుందని, ఫలితంగా 90 శాతమే వర్షపాతం నమోదవుతుందని అంచనాలు ఉన్నాయని చెప్పారు. రానున్న రెండు మూడు రోజుల్లో తెలంగాణ అంతటా రుతుపవనాలు వ్యాపిస్తాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయని, దక్షిణ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండగా.. ఉత్తర ప్రాంతంలోని అనేక జిల్లాలో హీట్‌వేవ్ పరిస్థితులున్నాయని చెప్పారు. రానున్న రెండు మూడు రోజులపాటు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో హీట్‌వేవ్ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు.

## సంపాదకీయం

# టాలీవుడ్‌కు ఏమైంది

తెలుగు సినీ పరిశ్రమ సంక్షోభంలో ఉంది. ఏడాదిగా నిర్మాతకు నికరంగా లాభాలు మిగిల్చిన సినిమా లేదంటే అతిశయోక్తి కాదు. వందల కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న సినిమాలు.. రిలీజ్ ఎప్పుడో తెలియని దుస్థితిలో ఉన్నాయి. దీంతో నిర్మాతకు రిలీజ్‌కు ముందే చుక్కలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఏడాది జరిగితే.. సీజీ వర్క్‌కు రెండుమూడేళ్లు తీసుకుంటూ.. ఏళ్ల తరబడి సాగదీస్తున్నారు. అంత టైమ్ తీసుకున్న సినిమాలు కూడా రిలీజయ్యాక.. సీజీ వర్కా బాగాలేదనే టాక్ తొలిరోజే బయటికొస్తోంది. ఇలా వందల కోట్ల బడ్జెట్లు.. ఏళ్ల తరబడి షూటింగులతో సినిమా రిలీజ్ కు ముందే నిర్మాతలు మునిగిపోతున్న దుస్థితి టాలీవుడ్‌లో కనిపిస్తోంది. తెలుగు సినీ పరిశ్రమ ప్రస్తుతం సంక్షోభంలో పడింది. గడిచిన ఏడాదిలో అసలు హిట్ మాటే వినలేదంటున్నారు. ఇంకా మాట్లాడితే పుష్ప 2 తర్వాత నిర్మాతలకు నికరంగా డబ్బులు మిగిల్చిన సినిమా లేదని టాలీవుడ్ నిట్టూరుస్తోంది. సినీ పరిశ్రమలో చిన్న నిర్మాతలు ఎప్పుడో మునిగారు. పెద్ద నిర్మాతల స్థితి కూడా పైన పటారం. లోన లొటారంలా ఉంది. చివరకు అమెరికాలో సంపాదించిన డబ్బులతో సినిమాలు తీసే నిర్మాతలు కూడా మునిగిపోతున్నారు.తెలుగు సినీ పరిశ్రమలో మొదట్నుంచీ విజయాల శాతం తక్కువే. ఎన్నో లెక్కలు వేసుకుని.. ఎంతో జాగ్రత్తగా తీసే సినిమాలే ఆడతాయని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. అలాంటిది అసలు కనీస జాగ్రత్తలు తీసుకోకుండా.. గాల్లో లెక్కలు వేసుకుని తీసే సినిమాల గురించి చెప్పాల్సిన పనే లేదు. మొదట్లో కథల ఎంపిక కోసం ఏళ్ల తరబడి చర్చలు జరిగేవి. ఒకసారి కథ తయారయ్యాక కూడా 24 విభాగాల వారి సలహాలు తీసుకునేవారు. అలా బాగా నలిగిన, మార్పులు చేర్పులు చేసిన కథనే తెరకెక్కించేవారు. అలాగే కథకు తగ్గట్టుగా నటీనటుల ఎంపిక ఉండేది. కాంబినేషన్ల కోసం ఆరాటం, క్రేజ్ ఉన్న నటులే ఉండాలనే జంఝాటం ఏమీ ఉండేవి కాదు. పెద్ద హీరోలు అడిగినా కూడా.. ఈ కథ మీకు సరిపడదని నిర్మాతలు, దర్శకులు నిర్మొహమాటంగా చెప్పేసేవారు. ఎందుకంటే అప్పుడు కథే హీరో. సినిమాకే సింహాసనం. నటీనటులు, మిగతా వారికి ఎక్కువ ప్రాధాన్యత లేదు. ఆ రోజుల్లో ఓ సినిమాకు ప్రేక్షకుల ఆదరణ దక్కితే.. దాన్ని మిగతా భాషల్లోనూ డబ్ చేసేవారు. అప్పుడు డబ్బింగ్ రైట్స్ రూపంలోనూ డబ్బులొచ్చేవి. కొన్ని సినిమాలు నేరుగా పెట్టుబడి తేలేకపోయినా.. డబ్బింగ్ రైట్స్ తో నిర్మాతలు గట్టెక్కిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితే లేదు. కాంబినేషన్ల కోసం విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు.తెలుగు సినిమాకు హంగులు, ఆర్భాటాలు చాలా ఎక్కువయ్యాయి. మార్కెట్ కూడా పెరిగిందని కొన్ని హిట్ సినిమాల కలెక్షన్లు చూపించి గొప్పగా చెప్పుకుంటున్నారు. కానీ ఏం మారినా.. విజయాల శాతం మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా ఉంది. ఏటా వందల సినిమాలు రిలీజ్ కావడమే కానీ.. డబ్బులు తెచ్చే సినిమాలు మాత్రం కనిపించడం లేదు. అడపాదడపా హిట్టయ్యే సినిమాల గురించి చెప్పుకోవడమే కానీ.. రెగ్యులర్‌గా లాభాలు మాత్రం రావడం లేదు. ఇప్పటికే సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల ప్రభావం చూచాయగా కనిపిస్తూనే ఉంది. కాకపోతే నిర్మాతలు మాత్రం కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుంది కాబట్టి.. పైన పటారం.. లోన లొటారం స్థితిని మెయింటైన్ చేస్తున్నారు. అమెరికాలో 10-20 ఏళ్ల పాటు డబ్బులు సంపాదించుకుని.. ఆ డబ్బులు పెట్టి సినిమాలు తీస్తున్న ఎన్నారై నిర్మాతలు కూడా నిండా మునుగుతున్నారు. వీరు మొదట పరిమిత స్థాయిలో సినిమాలు తీసి.. కాస్త లాభం కనిపించగానే.. నలుగురైదురు హీరోలు, డైరక్టర్లకు అడ్వాన్సులిచ్చి అడ్డంగా బుక్కైపోతున్నారు.ఒకప్పుడు స్క్రిప్ట్ పూర్తయ్యాక, నటీనటుల డేట్స్ అన్నీ కుదిరితేనే దర్శక-నిర్మాతలు సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లేవారు. రానురానూ మార్పులు వచ్చాయి. షూటింగ్ మొదలయ్యే ముందు కూడా సన్నివేశాలు రాసుకుంటూ కూర్చోవడం వల్ల సినిమా వ్యయపెరిగిపోవడమే కాకుండా, నాణ్యతా దెబ్బతింటోందని సీనియర్ నటులు, రచయితలు వివిధ ఇంటర్వ్యూల్లో చెప్పారు. స్క్రిప్ట్ పూర్తయిన తర్వాత మరింత మెరుగు కోసం చిన్న చిన్న మార్పులు చేసుకోవచ్చు కానీ, అప్పటికప్పుడు కొత్త సన్నివేశాలు రాయడం కూడా నిర్మాణ వ్యయం పెరగడానికి కొన్నిసార్లు కారణమవుతోంది. ఇక సృజనాత్మకత పేరుతో దర్శకులు వేయించే సెట్లు, అనవసర హంగులు, విదేశీ ప్రయాణాలు.. ఇవన్నీ నిర్మాణ వ్యయాన్ని తడిసి మోపెడు చేస్తున్నాయి. ఇవన్నీ నిర్మాతలపై మోయలేని భారం మోపి.. అంతిమంగా టాలీవుడ్‌కి తీరని నష్టం చేస్తున్నాయి. సినీ పరిశ్రమకు ఎవరో పని గట్టుకుని నష్టాలు తేవడం లేదు. స్వయంగా చిత్ర పరిశ్రమే చేజేతులా సంక్షోభాన్ని కొనితెచ్చుకుంటోంది. ఇప్పటికే సగం మునిగింది. కనీసం ఇప్పటికైనా మేలుకోకపోతే.. నిండా మునిగే ప్రమాదం లేకపోలేదు. అనారోగ్యకర పోకడల్ని మొదట్లోనే తగ్గించుకునే ప్రయత్నం చేస్తే.. పరిస్థితి ఇక్కడదాకా వచ్చేది కాదు. కానీ పెడ ధోరణుల్ని ట్రెండ్ గా, కొత్త తరహా మార్కెటింగ్ సూత్రాలుగా చెప్పుకుని అదే ఒరవడిలో కొట్టుకుపోతున్నారు. ఎవరైనా సీనియర్లు సలహాలివ్వబోయినా.. వినిపించుకోవడం లేదు. అదేమంటే కాలం మారిందని చెబుతూ.. తెలుగు సినిమాని చేజేతులా చంపేయటానికి కంకణం కట్టుకున్నారు. కనీసం తెలుగు సినిమాల్ని ఓటీటీలు కూడా ఎందుకు కొనడం లేదని ఎవరూ ఆలోచించడం లేదు. ఇప్పటికైనా టాలీవుడ్ ఆత్మావలోకనం చేసుకోకపోతే.. రాబోయే రోజుల్లో తెలుగు సినీ పరిశ్రమ ఒకటుండేది అని చెప్పుకోవాల్సి వస్తుందేమో. అందుక ఇకనైనా ఒకరిపై ఒకరు నెపం నెట్టేసుకునే ప్రయాస మానేసి.. అందరూ కలిసి సమష్టి బాధ్యత తీసుకుంటే కానీ.. తెలుగు సినిమా పరిశ్రమ గాడిన పడే పరిస్థితి కనిపించడం లేదు.

# తెలంగాణపై కరువు పంజా తప్పదా?



భూతాపం కారణంగా రుతుపవనాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ఎప్పుడు వస్తాయో, ఎలా మారుతాయో చెప్పలేని అస్థిరతలను కలిగి ఉంటున్నాయి. పదేండ్లపాటు సాగిన ఇండో-జర్మన్ నిపుణుల అధ్యయనం ఇదే విషయాన్ని స్పష్టంచేసింది. రుతుపవనాల రాక, ప్రభావం గురించి అంచనా వేయగలిగితే తగిన జాగ్రత్తలు పాటించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వాలు, అధికారులు, ప్రజలు, రైతులు సన్నద్ధంగా ఉంటారు. కానీ ఎప్పుడు ఎలా వస్తాయో తెలియకుండా ముందస్తుగా అంచనా వేయడానికి వీలు లేకుండా రుతుపవనాలు ముంచుకొస్తున్నాయి. ఇదంతటికీ కారణం భూతాపం అని అధ్యయనంలో నిపుణులు స్పష్టంచేశారు. కాబట్టి రుతుపవనాల ఆరంభం, ముగింపు పట్ల ఉన్న అభిప్రాయాలను మార్చుకోవాల్సిన అవసరమున్నది. ప్రస్తుతం ఎల్ నినో కరువు పరిస్థితులు పొంచి ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చాలా అవసరం. వాతావరణ అధ్యయనంలో సాధారణంగా రెండు ప్రధానమైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఒకటి అధిక వర్షాలు కురిసిన రోజుల సంఖ్య, రెండోది అధిక ఎండలు ఉన్న రోజుల సంఖ్య. ఇవే రెండు అంశాల ప్రాతిపదికన జరిగిన ఇండో-జర్మన్ అధ్యయనంలో నిపుణులు ఆసక్తికరమైన అంశాలను గుర్తించారు. రోజుకు 80 మిల్లీ మీటర్లకు పైగా కురిసే అత్యంత భారీ వర్షాలు ప్రస్తుతం రెండేండ్లకు ఓసారి కురుస్తున్నాయని అధ్యయనంలో తేలింది. కర్బన ఉద్గారాలు ఎలా ఉన్నప్పటికీ ఇలాంటి భారీ వర్షాలు 2050 నాటికి 60 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడయింది. ఇలాంటిది భారీ వర్షాలే వరదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అదే విధంగా అత్యంత ఉష్ణోగ్రతలు కలిగిన రోజుల సంఖ్య కూడా గణనీయంగా పెరగనున్నది. ప్రజల ఆరోగ్యాలపై ఎండలు ప్రతికూల ప్రభావం చూపుతా యి. ప్రమాదాలు జరగడం, కార్మికుల పనితీరు తగ్గిపోవడం కూడా కనిపిస్తుంది. ప్రస్తుతం ఉన్న సగటు తో పోల్చితే కర్బన ఉద్గారాల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ 2050 నాటికి ఏడాదిలో 20 రోజులు, 2100 నాటికి 40 రోజులు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నదని అధ్యయనం హెచ్చరిస్తున్నది.

మరోవైపు ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతున్నట్టు ఇప్పటికే స్పష్టమవుతున్నది. భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం వేగంగా వేడెక్కడం వల్ల రుతుపవనాల వ్యవస్థ బలహీనపడుతున్నది. మరోవైపు హిందూ మహాసముద్రంలోని తూర్పు, పడమర ఉష్ణధ్రువాలు తటస్థ దశలో ఉండటంతో రుతుపవనాలకు అదనపు తేమ అందించే పరిస్థితి కనిపించడంలేదు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల ప్రవేశం ఆలస్యమైంది. దీంతో ఎల్ నినో ఏర్పడనున్నట్టు తెలుస్తున్నది. తెలంగాణపై ఎల్ నినో తీవ్రమైన ప్రభావాలను చూపే అవకాశం ఉన్నది. ఇది కరువు పరిస్థితులను తీవ్రం చేయడంతోపాటు వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇండో-జర్మన్ అధ్యయనంతోపాటు, భారత వాతావరణ విభాగం అంచనాలను గమనిస్తే ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత స్థాయిలో అత్యంత సవాళ్లు ఎదురుకానున్నాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు నాలుగు రోజులు ఆలస్యంగా జూన్ 8, 9 తేదీలలో జోగులాంబ గద్వాల జిల్లా మీదుగా తెలంగాణలోకి ప్రవేశించాయి. కానీ ఇవి బలహీనంగానే ఉన్నాయి. జూన్, జూలైలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలపడి, వర్షపాతం భారీగా తగ్గిపోతుందని తెలుస్తున్నది.

ఎల్ నినో ప్రభావం తెలంగాణలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలపై అధికంగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. హైదరాబాద్ సహా మధ్య తెలంగాణ ప్రాంతంలో మాత్రమే సగటు వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు నెలకొన్నాయని అంటున్నారు. అలాగే, వర్షాలు స్థిరంగా పడకుండా తక్కువ సమయంలో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసి, ఆ తర్వాత వారాల తరబడి ఎండలు కొనసాగే పరిస్థితి ఏర్పడవచ్చు.

సాధారణంగా రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత ఎండలు తగ్గుతాయి. కానీ ఈ సారి ఎల్ నినో ప్రభావం వల్ల రుతుపవనాల ప్రవేశం తర్వాత కూడా చాలా ప్రాంతాల్లో వడగాలులు, అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. ఇది ప్రజారోగ్యంతోపాటు వ్యవసాయ కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉన్నది. సాధారణంగా ఎగువ రాష్ట్రాల నుంచి కృష్ణా, గోదావరి నదుల్లోకి వచ్చే వరదపై తెలంగాణ నీటి అవసరాలు ఆధారపడి ఉంటాయి. కానీ కర్నాటక, మహారాష్ట్రల్లో కూడా కరువు పరిస్థితులే నెలకొనడంతో జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లోకి నీటి ప్రవాహాలు నిలిచిపోవడం, తగ్గిపోవడం వంటివి జరుగుతాయి. ఫలితంగా తెలంగాణలో నీటి ఎద్దడి సమస్య ఎదురవుతుంది. పట్టణాలు, నగరాలకు తాగునీటి సరఫరాకు కూడా కటకట తప్పదు. మరోవైపు ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం కరువు హెచ్చరికలను జారీ చేసింది.

అధిక నీరు అవసరమయ్యే వరి సాగును తగ్గించుకోవాలని రైతులకు సూచించింది. కాలువల ద్వారా సాగు నీరు అందే ప్రాంతాల్లో మాత్రమే వరి వేయాలని చెప్పింది. తక్కువ కాలంలో, తక్కువ నీరు అవసరమయ్యే, కరువును తట్టుకొనే పప్పు ధాన్యాలు, నూనె గింజలు, సోయాబీన్, పత్తి వంటి పంటల సాగు వైపు రైతులు మళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వానకాలం పంటలపైనే కాదు, యాసంగి సాగుపై కూడా ప్రభావం చూపే అవకాశమున్నది. వర్షాకాలం ముగిసే సమయానికి జలాశయాల్లో నీటిని నిల్వలు తగ్గిపోతే చలికాలం నాటికి పంటలకు అవసరమయ్యే నీటి సమకూర్చడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో కరువును ఎదుర్కోవడంలో కాళేశ్వరం ప్రాజెక్టు కీలక పాత్ర పోషించగలదని నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. గోదావరి జలాలను జలాశయాలు, చెరువుల్లోకి తరలించడం ద్వారా వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సంవత్సరాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా కాళేశ్వరం ప్రాజెక్టును రూపొందించారు. కానీ మరమ్మతుల ఆలస్యం కారణంగా ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తి సామర్థ్యాన్ని ప్రభుత్వం వినియోగించలేకపోతున్నది. ప్రస్తుతం తెలంగాణపై ఎల్ నినో కరువు కోరలు చాచిన నేపథ్యంలో కాళేశ్వరం మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, వ్యవసాయరంగానికి భరోసా కల్పించాల్సిన అవసరమున్నది. మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా భవిష్యత్తులో వర్షాలను అంచనా వేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ముందస్తుగా తీసుకోవాల్సిన సరైన జాగ్రత్తలపై కూడా స్పష్టత ఉండదు. గ్రామాల్లో రైతులు ఎలాంటి ఏర్పాట్లు చేసుకోవాలి, పట్టణ ప్రాంతాల్లోని పరిశ్రమలు, సంస్థలు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేది అంతుపట్టదు. అంతుపట్టని వాతావరణం, కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి. రైతులకు సరైన సమయంలో సూచనలు అందించాలి. సాగునీటి నిర్వహణ, పెట్టుబడి సాయం పథకాలను సక్రమంగా అమలు చేయాలి. పంట కొనుగోలు విధానాలు, ఆహారభద్రత పథకాలను మెరుగుపర్చాలి. ఇవే వ్యవసాయరంగ భవిష్యత్తును నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

# అస్తిత్వ భావన బలపడితే కుట్రలకు చెక్!

మాకియవెల్లి అనే ప్రముఖ ఇటాలియన్ రచయిత దుర్మార్గపు సిద్ధాంతం ప్రకారం-'చెరువులో నిశ్శబ్దంగా ఉన్న నీటిని పైకి, కిందికి కదిలిస్తే, అందులో ఉన్న చేపలు భయంతో దిక్కుతోచక ఉపరితలానికి వస్తాయి. అప్పుడు జాలరి ఎలాంటి శ్రమ లేకుండా వాటిని తన వలలో వేసుకోవచ్చు'. ప్రస్తుత తెలంగాణ రాజకీయ దృశ్యాన్ని ఈ కోణం నుంచి చూసే..ఇక్కడ చెరువు-తెలంగాణ సమాజం అయితే, నీటిని కల్లోలపరుస్తున్నది-చంద్రబాబు, పవన్ కల్యాణ్, వారికి లోపాయికారిగా సహకరిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. చేపలు-తెలంగాణ ప్రజలు, అస్తిత్వం, రాజకీయ చైతన్యం. తెలంగాణ ప్రభుత్వ అప్పులు మాకియవెల్లి తన 'ది ప్రిన్స్' గ్రంథంలో చెప్పిన అత్యంత దుర్మార్గపు నియమం ఏంటంటే, ఒక సామ్రాజ్యాన్ని శాశ్వతంగా లొంగదీసుకోవాలంటే అక్కడి ప్రజల ఉమ్మడి చైతన్యాన్ని, సంస్కృతిని ముందుగా విచ్ఛిన్నం చేయాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ద్వయం సరిగ్గా ఇదే సూత్రాన్ని అమలు చేస్తున్నది. హైదరాబాద్‌లో తాము అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయల విలువైన ల్యాండ్ బ్యాంకులు, రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాలను కాపాడుకోవటం, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాకుండా చూడటం. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో శాంతిని విచ్ఛిన్నం చేసి అస్థిరపరచటం లాంటి లక్ష్యం కావచ్చు. కేసీఆర్ వస్తే తమ అక్రమాస్తుల పునాదులు కదులుతాయని భయపడే ఈ ఆంధ్రా శక్తులు, తెలంగాణ రాజకీయ క్షేత్రంలో రెచ్చగొట్టే సన్నివేశాలను సృష్టిస్తూ, కుల, వర్గ విభేదాల పేరిట, విగ్రహాల పేరిట, పదం లేదని..ఇలా ఎన్నో రూపాల్లో సాంస్కృతిక దాడులు.. నిరంతరం అలజడి సృష్టిస్తూనే ఉన్నారు.హైదరాబాద్ వార్తలు మాకియవెల్లి సిద్ధాంతం ప్రకారం..ఒక బలహీనమైన పాలకుడు తన ఉనికిని కాపాడుకోవటానికి శత్రువులతోనైనా చేతులు కలుపుతాడు. ఇపుడు గుంపు మేస్త్రీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికి, ప్రజల దృష్టిని మళ్లించటానికి ఈ ఆంధ్రా శక్తులు సృష్టిస్తున్న కృత్రిమ అలజడిని ఒక సాధనంగా వాడుకుంటున్నాడు. కానీ ఆయన గమనించని విషయం ఏమిటంటే..ఈ చెరువు పూర్తిగా కల్లోలమైతే నష్టపోయేది తెలంగాణ సమాజమే. బహుశా తెలిసే ఆయన చేస్తూ ఉండవచ్చు. ఈ శక్తుల అంతిమ వ్యూహం కేవలం రాజకీయ లబ్ధి మాత్రమే కాదు; హైదరాబాద్‌ను ఒక కేంద్రపాలిత ప్రాంతంగా మార్చాలనే వ్యూహం కూడా ఉండవచ్చని పలువురు తెలంగాణవాదుల వాదన. ఒకవేళ హైదరాబాద్ కేంద్ర పరిధిలోకి వెళ్తే, ఇక్కడి చట్టాలు మారిపోతాయి, స్థానిక ప్రభుత్వాల అధికారం



పోతుంది. అప్పుడు తాము చేసిన భూదందాలు శాశ్వతంగా సురక్షితంగా ఉంటాయని ఈ జాలర్లు లెక్కలు వేసుకుంటున్నారు. వారు విసురుతున్న వల కేవలం హైదరాబాద్ మీదనే కాదు, తెలంగాణ ప్రజా చైతన్యంపై, దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ అస్తిత్వం మీద. ఇక్కడి ప్రజల రాజకీయ అవగాహనను గందరగోళంలో ముంచి, వారిని మానసికంగా బలహీనపరచటమే ఈ ఆటలోని పెద్ద చేప దురుద్దేశం. ఎప్పుడైతే ప్రజలు తమ హక్కులను మరిచి ఈ కృత్రిమ వివాదాల వలలో చిక్కుకుపోతారో, అప్పుడు ఈ శక్తులు అనుకున్న కుట్రలు సులభమ వుతాయి. తెలంగాణ ప్రజలు ఈ మాకియవెల్లి కుతంత్రాలను గుర్తించి, ఆ వలలో చిక్కకుండా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన తరుణమిది. మొదటిది: ఎరను చూసి లొంగిపోవద్దుడజాలరి విజయం చేపల ఆవేశం మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ శక్తులు కల్పిస్తున్న తీవ్ర వివాదాలు తెరపైకి వచ్చినపుడల్లా ప్రజలు ఎమోషనల్ కాకుండా ప్రశాంతంగా ఉండాలి. ఆ వివాదాలన్నీ హైదరాబాద్ మీద కుట్ర నుంచి, వారి అక్రమ భూసామ్రాజ్యాల రక్షణ నుంచి ప్రజల దృష్టిని మళ్లించటానికి వేసిన కృత్రిమ ఎరలు అని గుర్తించటమే మొదటి విజయం. ప్రజలు స్పందించటం మానేస్తే, జాలరి ఆట సాగదు.

రెండవది: బురద నీటిని నిజాలతో శుభ్రం చేయటండ నీటిని కల్లోలపరిచినప్పుడు అపోహలు, అబద్ధాలు తొందరగా వ్యాపిస్తాయి. దీనికి విరుగుడు 'నిజాల వెల్లడి'. తెలంగాణలోని అపారమైన రాజకీయ చైతన్యం ఉన్న యువత, సామాజిక మాధ్యమాలు, మేధావులు ప్రతి ఒక వివాదం వెనుక ఉన్న ఆర్థిక, భూసంబంధిత ప్రయోజనాలను విశ్లేషించి ప్రజల ముందు పెడుతూనే ఉండాలి. సంయమనం కోల్పోకుండా రాజకీయ డ్రామాలను, హైదరాబాద్‌లోని ల్యాండ్ బ్యాంకుల రక్షణ ప్రణాళికలను ఆధారాలతో సహా బట్టబయలు చేయటం ద్వారా ఆ బురద నీటిని మళ్లీ స్వచ్ఛంగా మార్చవచ్చు.

మూడవది: 'తెలంగాణ అస్తిత్వాన్ని' రక్షణ కవచంగా మార్చుకోవటం... మాకియవెల్లి సిద్ధాంతం ప్రకారం చేపలను విడివిడి గుంపులుగా విడగొడితేనే వల వేయటం సులువవుతుంది. ఇక్కడి ప్రజలను కూడా కులాలు, పార్టీల పేరుతో విడగొట్టాలని చూస్తున్నారు. దీనికి విరుగుడు- మనమంతా ఒక్కటే అనే 'తెలంగాణ అస్తిత్వ' భావనను బలంగా పట్టుకుని ఉండటం. ఏ సమస్య ఎదురైనా 'దీనివల్ల తెలంగాణ సార్వభౌమత్వానికి, ఇక్కడి ప్రజలకు లాభమా? నష్ట మా?' అనే ఒక్క కోణం నుంచి ఆలోచిస్తే, శత్రువులు విసిరే విభజిత వలలు ముక్కలైపోతాయి.

చివరిగా: అసలైన సమస్యలపై పాలకులను నిలదీయాలి. ప్రభుత్వం ఆంధ్రా శక్తుల నాటకాలకు సహకరిస్తే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తామనే హెచ్చరికను పంపాలి. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ మళ్లీ రావటం ఖాయమనే ఆ శక్తులకు తెలిసిందే. చెరువులో చేపలన్నీ ఆందోళన, భయం లేకుండా, ఏకతాటిపై ఉండి, వలను స్పష్టంగా చూడగలిగితే..ఆ జాలరి ఎంత ప్రయత్నించినా ఒక్క చేపను కూడా పట్టలేడు. తెలంగాణ సమాజం తన చారిత్రక చైతన్యంతో నిశ్శబ్దంగా ఉంటూనే ఈ కుట్రను గమనిస్తే, ఆ జాలర్లు తమ వలలను సర్దుకుని ఖాళీ చేతులతో వెనుతిరగక తప్పదు.

# నిబంధనాలను తుంగలో తొక్కుతూ పశువుల రవాణా..

వాహనాలలో పరిమితికి మించి పశువుల రవాణా..

ఈ నిబంధనలు ముస్లింల బక్రీద్ పండగ కేనా అన్న ఆరోపణలు..

రైతుల పేరిట అధిక లోడుతో పశువుల రవాణా..





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాబ్యూరో,జూన్11(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం ముస్లింల పండుగ బక్రీద్ వచ్చిందంటే చాలు పశువుల రవాణాను అడ్డుకోవడంలో చిన్న చిన్న గల్లీ,పార్టీ లీడర్లు సంబంధిత అధికారులను ఉసిగొల్పుతూ హడావిడి చేస్తుంటారు. ఆ అధికారులు ప్రభుత్వాన్ని బంధనాల ప్రకారం బుల్లెరో,అశోక్ లేలాండ్ లాంటి వాహనాలలో రెండు జంతువులు ఐచర్ వ్యానులలో ఐదు లేదా ఆరు జంతువుల కంటే ఎక్కువ పరిమితిని మించి జంతువులనుతీసుకువెళ్లరాదన్న నిబంధనలు విధిస్తారు.ప్రభుత్వ నిబంధనలు ఎప్పుడూ ఒకేలా ఉండాలి కానీ ఒక సమయంలో ఒకే విధంగా ఇంకో సమయంలో ఒకవిధంగా ఉండరాదు అలాంటిదే ఇప్పుడు ఇక్కడ జరుగుతున్న చర్చ బక్రీద్ పండగ అయిపోయిందంటే చాలు వాహనాలలో పరిమితికి మించి జంతువులను రైతుల పేరిట ఒకచోట నుండి మరో చోటకి రవాణా చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల అంతర్యం ఏమిటని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రతి గురువారం జానూర్ మండలంలో పశువుల సంత జరుగుతుంటది అక్కడినుండి ప్రతి గురువారం ఉట్నూర్,ఇంధన్ పెల్లి ,జన్నారం దండపెల్లి మీదుగా రైతుల పేరిట పది నుండి 30 బుల్లెరో,అశోక్ లేలాండ్ వాహనాలు వెళ్తుంటాయి ఒక్కొక్క వాహనంలో పరిమితికి మించిన 4,5 ఒక్కొక్క బుల్లేరు అశోక్ లేలాండ్ లో 6ఎడ్లు,గోడ్లను,బర్లను నింపి కిక్కిరిసి తీసుకు వెళుతున్నారు.ఇట్టి నిబంధనలు ఎల్లప్పుడూ వర్తించయ అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం జైనుర్ నుండి ఉట్నూరు,జన్నారం దండ పెల్లి మీదుగా పరిమితికి మించి అధిక ఒక్కో వాహనంలో ఐదు,ఆరు జంతువులను నింపుకొని జంతువులు కదలారాని, నిలబడడానికి స్థలం లేకుండానే కిక్కిరిసి తీసుకెళుతున్న దృశ్యం మా ప్రతినిధి దృష్టికి వచ్చినది.ఇంధన్ పెల్లి వద్ద కొన్ని వాహనాలను అధిక జంతువులను తీసుకువెళుతున్నటువంటి వాహనాల ఫోటో మా దృష్టికి వచ్చినది.సంబంధిత అధికారులు ఎల్లప్పుడూ గట్టిగా నిఘా ఏర్పాటు చేసి వాహనాలలో పరిమితికి మించి జంతువులను తీసుకువెళుతున్నటువంటి వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.బక్రీద్ పండుగలో వర్తించినటువంటి నిబంధనలు ఎల్లప్పుడూ వర్తించయా ..అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు గట్టి నిఘ ఏర్పాటు చేసి ప్రతి గురువారం ఇందన్ పెల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపడుతూ పరిమితికి మించి జంతువులను తీసుకెళ్తున్నటువంటి వ్యక్తులపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**పశువుల డాక్టర్ కస్తూరి శ్రీనివాస్ వివరణ..**

ఇలాంటి వాహనాలలో రెండు జంతువుల కంటే ఎక్కువగా తీసుకువెళ్లరాదని ఆ జంతువులను తీసుకువెళ్లేటప్పుడు తీసుకువచ్చే ప్రదేశంలో నుండి మార్కెట్ లో ఇచ్చినా రిసిప్ట్ తో పాటు పశువుల డాక్టర్ ఇచ్చినటువంటి రిసిప్ట్ కూడా ఉండాలని బొలెరో, అశోక్ లేలాండ్ వాహనాలలో రెండు జంతువుల కంటే ఎక్కువ తీసుకువెళ్లినట్టయితే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవచ్చని ఐచర్ వాహనాలలో ఆరు జంతువులు కంటే ఎక్కువ తీసుకో వెళ్ళరాదు.రవాణా సమయంలో పశువులకు ఆహారము నీటి వసతులు కల్పించాలని తెలిపారు.

**ఇందన్ పెల్లి పశువుల డాక్టర్ రాజ్ కుమార్ వివరణ..**

జంతువులను రవాణా చేసేది రైతులు అయినా ఎవరైనా చష్టపరంగా అందరూ ఒకటే కావున వీటిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం పోలీస్ అధికారులు కూడా వీటి పైన చర్యలు తీసుకోవచ్చు మేము ఇచ్చిన వివరాల ప్రకారం పోలీస్ అధికారులు కూడ చర్యలు తీసుకోవచ్చుఅని తెలిపారు.

**జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ వివరణ..**

ఏ వాహనంలో ఎన్ని జంతువులు వెళ్లాలి అనేది పశువుల డాక్టర్ నిర్ధారిస్తారు.అలా పరిమితికి మించి పశువుల రవాణా జరిగితే చట్టరీత్యాచర్యలు తీసుకోవడానికి వెనుకాడను అని తెలిపారు.

# తాగునీటి సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం...





**అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో తాగునీటి సరఫరా మౌలిక వసతుల అభివృద్ధి కోసం చేపడుతున్న పనులను బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్,అదనపు కలెక్టర్ చంద్రయ్య గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న పైప్‌లైన్ నిర్మాణం,ఎత్తైన నీటి నిల్వ ట్యాంకులు,నీటి సరఫరా వ్యవస్థల అభివృద్ధి పనులను సందర్శించి పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులు పనుల ప్రస్తుత స్థితి,పూర్తయిన పనులు, మిగిలిన పనులు, పూర్తి గడువు తదితర అంశాలపై వివరాలు అందించారు.పట్టణ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న పనులు వేగంగా పూర్తి కావాలని శాసనసభ్యులు సూచించారు.పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ చంద్రయ్య కూడా పనుల అమలులో పారదర్శకత, నాణ్యత, వేగం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,ఇంజినీరింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పనులు పూర్తయిన తర్వాత పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.

## ఉప్పల్ సత్యనగర్,శాంతినగర్ లో రూ.1.35 కోట్లతో డ్రైనేజీ,సీసీ రోడ్ నిర్మాణ పనులు..

**పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సత్యనగర్,శాంతినగర్ లో రూ.1.35 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్ పనులను మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.మొత్తం రూ.1.35 కోట్లతో డ్రైనేజీ, నిర్మాణం పనులు చేపట్టారు.ఆయా పనులను కాలనీవాసులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...వర్షాకాలం లోపు డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు . త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి.ఇచ్చిన మాట ప్రకారం సత్యనగర్ మరియు శాంతినగర్ కాలనీను ఆదర్శకాలనీగా తీర్చిదిద్దుతాం”అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె. విజయ్ కుమార్,కె.సతీష్ ముధిరాజ్,ఎ.శివ కుమార్,పి. సంజీవ రెడ్డి,యు.రాజు గుప్తా,సీనియర్ సత్యనారాయణ,నరేష్ చారి,బి.రాజు, జె.భాను, కరుణాకర్ రాజు,రమణ,ఎం.విజయ్ కుమార్,ఎం. సురేష్, సత్యనారాయణ,ఏక స్వామి,లక్ష్మి,శివ పార్వతి,శిరీష వాణి,వాణి,ఎ.లక్ష్మి,లత, సరోజిని,సుజాత,పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

**అడవి జంతువుల రక్షణకు కీలక అడుగు..**

**బెల్లంపల్లిలో రెస్క్యూ బృందం నూతన భవనం ప్రారంభం..**



**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెస్క్యూ బృందం నూతన భవనాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అడవి జంతువులు మానవ నివాస ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు ప్రజల భద్రతతో పాటు జంతువుల సంరక్షణ కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. మనిషి--జంతు ఘర్షణలను తగ్గించడంలో రెస్క్యూ బృందాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ఇలాంటి సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.అడవి జంతువుల సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా ఘటనలు జరిగితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.వఈ కార్యక్రమంలో అటవీశాఖ డివిజనల్ అధికారి విజయ్ కుమార్,అటవీశాఖ పరిధి అధికారి పూర్ణచందర్,ఉపపరిధి అధికారి గౌరీశంకర్,అటవీ శాఖ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులుప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## వచ్చానాయక్ తండాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట..

**ప్రైవేట్ బడి వద్దు,ప్రభుత్వ బడి ముద్దు.**




**ఖమ్మం,జూన్11(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వచ్చానాయక్ తండా పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జి. కృష్ణకుమారి మాట్లాడుతూ..పిల్ల భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరం,విద్యార్థులు,చదువే ఉన్నత శిఖరాలను అవరోధిస్తోంది,చదువుకు మించిన జ్ఞానం మరొకటి లేదు,మీ పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలో చేర్చండి అంటూ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు మరియు ప్రభుత్వ ఉచిత పథకాలను వివరించి ఆరుగురు విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ బానోతు మారోని, మరియు ఉపాధ్యాయులు ఆది నారాయణ రాంబాబు,విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొనడం జరిగింది

# ఉప్పల్ డివిజన్‌లో ప్రధాని నరేంద్రమోదీ పాలన 4399రోజుల పూర్తి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం..





**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూశాంతినగర్ కాలనీలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన విజయవంతంగా 4399రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర సూచన మేరకు ఉప్పల్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు భాజ జయరాం ఆధ్వర్యంలో బంగారు మైసమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, ప్రధాని నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సురేఖ,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు,మోదీ సుపరిపాలన గురించి బస్తీ వాసులకు వివరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ...ప్రధాని నరేంద్రమోదీ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని,అలాగే ఉప్పల్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బల్వంత్ చారి, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా, మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరేందర్, యువ మోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్,గిరిజన మోర్చా అధ్యక్షులు రాజునాయక్,మైనార్టీ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ల జాన్,సోషల్ మీడియా కన్వీనర్ అభిరామ్, దళిత మోర్చా నాయకులు శివకుమార్,వినోద్, సిలివేరు సుదర్శన్, సతీష్,రామ్ నివాస్, రవితేజ, జస్ట్ బీర్ శేఖర్,యువ మోర్చా అధికార ప్రతినిధి వెంకట్ సాయిముదిరాజ్, రాజేందర్, మహిళా మోర్చా నాయకురాళ్లు నవత, జ్యోతి, శారద, కోమలత, విజేత,పూజ,మాధవి,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కిచెన్ షెడ్‌కు రేకులు ఏర్పాటు..



**మందమర్రి,జూన్11(సూర్యరేఖ)** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే కాలనీలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్ ఆధ్వర్యంలో కిచెన్ షెడ్‌కు రేకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...రానున్న వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలలో మధ్యాహ్న భోజనాల తయారీ సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కిచెన్ షెడ్‌కు రేకులు వేయించడంతో వంట సిబ్బందిక ,విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కలిగిందని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యా సంస్థల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు సర్పంచ్ సేగ్యం వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో ఎస్సీలకు ఈవీ బైక్‌లు అందేలా చర్యలు..

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న ఈవీ బైక్ పథకంలో ఉప్పల్ నియోజకవర్గంలోని అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు బైక్‌లు అందేలా చూడాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతికి కట్టుబడి ఉందని,పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసే బాధ్యత తమదేనని ఈ సందర్భంగా నేతలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను పరిశీలించి,వెంటనే ఈవీ బైక్‌లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ ఆర్. మోహన్ ,ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ ,అకిటి ఆగంరెడ్డి, పోలేపాక అంజయ్య,నూతనకంటి రాజు,వంశి, సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవిక కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** వెంకట్ రెడ్డినగర్ నివాసి దేవిక అనారోగ్యంతో స్వర్గస్థులవడం అత్యంత విచారకరమని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అన్నారు. మృతురాలి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. దేవిక ఆత్మశాంతి చేకూరాలని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం అందించాలని ఆకాంక్షించారు. ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దేవిక కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ. 8లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి అందజేయడం జరిగింది. సహకరించిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ పరమేశ్వర్ రెడ్డికి వాళ్ల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలపడం జరిగింది. చికిత్స కోసం ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిన కానీ విధి వైపరీత్యం వల్ల మనం ఆమెను కాపాడు కోలేకపోయామని ఆకారపు అరుణ్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లామాజీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ షంబిపూర్ రాజును

కలిసిన బిఆర్ఎస్ నేతలు



**ఉప్పల్,జూన్11 (సూర్యరేఖ)** బిఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి ఉప్పల్ 10వ డివిజన్ పార్టీ యొక్క స్థితిగతులను వివరిస్తూ గత ఆదివారం పెట్టిన ప్రెస్ మీట్ లోని అంశాలను సవివరంగా వివరించడం జరిగింది. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పందిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేసి రాబోయే రోజుల్లో10వ డివిజన్ లో పార్టీ బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, మాజీ ప్రదాన కార్యదర్శి సోమసాని ప్రవీణ్,సోషల్ మీడియా మాజీ అధ్యక్షుడు వేముల వెంకట్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు అన్య వెంకటేష్,మాజీ జాయింట్ సెక్రటరీ సురవి సత్యపాల్ రెడ్డి,బిఆర్ఎస్ మాజీ యువజన అధ్యక్షుడు అరటికాయల వంశీ ముదిరాజ్,బీసీ సెల్ మాజీ ప్రదాన కార్యదర్శి మురళి, సంయుక్త కార్యదర్శి తుమ్మలపల్లి యాదగిరి రెడ్డి,లు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారి బడిబాట పట్టాలనే లక్ష్యంతో బడి బాటపై అవగాహన..



**మందమర్రి,జూన్11(సూర్యరేఖ)** గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా పాఠశాల లో చేరేలా చేయడమే లక్ష్యంగా "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట"కార్యక్రమాన్ని గురువారం పొన్నారం గ్రామంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు కలిసి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి క్రమం తప్పకుండా బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా సదుపాయాలు,ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం అవసరమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రఫిల్ రెడ్డి,ఉపసర్పంచ్ పెంచాల అమృత రాజలింగు, వార్డు సభ్యులు సంకే శ్రీనివాస్,సురిమిల్ల పద్మ, బోర్లకుంట లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, గ్రామ కార్యదర్శి హరీష్,ఏఈఓ రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ,లు), సూపర్వైజర్ల,కు శిక్షణ..



**ఖమ్మం,జూన్11 (సూర్యరేఖ)** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ లో భాగంగా గుర్తించిన వివిధ రకాల (అనోమాలీస్)పరిష్కారానికి అవసరమైన వర్గాల వారీ ధృవపత్రాలపై ఉపకలెక్టర్ అవగాహన కల్పించారు. అలాగే,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్ ) కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లు, క్షేత్రస్థాయి చర్యలు, నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియల పురోగతిని సమీక్షించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, అనామలీల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి అర్హ ఓటరికి న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం మరియు పారదర్శకతను నిర్ధారించడంలో (బిఎల్ ఓ)లు,సూపర్వైజర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్న సబ్ కలెక్టర్,పెండింగ్ అంశాల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోపు అన్ని కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

# శ్రీనగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో అధ్యక్షులు ఓం ప్రకాష్ అభ్యర్థన మేరకు చిలుకానగర్ మాజీ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కాలనీలోని పలు సమస్యలపై పర్యటిస్తూ సమస్యలను గుర్తించడం జరిగింది.కాలనీ వాసులతో పర్యటిస్తూ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది.కొన్ని వీధుల్లో నూతనంగా నిర్మించాల్సిన స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ల అవసరాన్ని, అదేవిధంగా కొన్ని వీధుల్లో బాగా పాడైపోయిన సిసి రోడ్ల స్థానంలో నూతన సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం కోసం,కొన్ని వీధుల్లో నూతన మంచినీళ్ల పైప్ లైన్ ఏర్పాటు చేయాలని,కాలనీలోని కొన్ని చౌరస్తాలలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక బస్తీ వాసులు కోరారు.అనంతరం కార్పొరేటర్ గీతా మాట్లాడుతూ... కాలనీ పర్యటనలో భాగంగా వివరించిన సమస్యలన్నిటికీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు వెచ్చించి వీలైనంత తొందరలో పనులన్నీ పూర్తి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.రాత్రనక పగలనక అహర్నిశలు కాలనీల మరియు బస్తీల అభివృద్ధి కొరకు నిర్విరామంగా నిరంతరంగా ప్రజలలో ఉంటూ ప్రజాసమస్యలు తెలుసుకుని వారి పరిష్కారం దిశగా కృషి చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతని శ్రీనగర్ కాలనీ సభ్యులు అభినందిస్తూ వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్,శ్రీనగర్ కాలనీ బస్తి వాసులు పాల్గొన్నారు.

# సీపీఎంకు పలువురు నేతల రాజీనామా..కొత్త పార్టీ ఏర్పాటు

**మంచిర్యాల,జూన్11(సూర్యరేఖ)** సీపీఎం రాష్ట్ర నాయకత్వంలోని కొందరి ముఠా ధోరణులు,వ్యక్తిగత పోకడలు,గ్రూపు రాజకీయాల కారణంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పలువురు జిల్లా,మండల స్థాయి నాయకులు ప్రకటించారు.ఈ మేరకు తమ రాజీనామా లేఖలను రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీకి పంపించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...రాష్ట్ర నాయకత్వం తమ ఆధిపత్యం కోసం మంచిర్యాల జిల్లాలో గ్రూపులను ప్రోత్సహించిందని ఆరోపించారు.పార్టీ నిర్మాణ సమస్యలు,నాయకత్వ వైఖరిపై పలుమార్లు రాష్ట్ర కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపలేదని విమర్శించారు.పార్టీ కోసం నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మతోన్మాద శక్తులను ఎదుర్కొంటామని చెప్పే నాయకత్వం, ఆచరణలో వాటికి అనుకూలంగా మారే విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు.కమ్యూనిస్టు విలువలు నాయకత్వ స్థాయిలో క్షీణించడంతో పార్టీ కిందిస్థాయి వరకు దెబ్బతింటోందన్నారు.నాయకుల తప్పులను ప్రశ్నించిన వారిపై ఒత్తిడి తెచ్చి పార్టీ నుంచి వెళ్లిపోయే పరిస్థితులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సీపీఎం పార్టీతో పాటు అనుబంధ ప్రజా సంఘాల పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.రాజీనామా చేసిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి,జిల్లా కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్,మాజీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరి, చెన్నూర్ కార్యదర్శి బోండ్ల సరిత,మంచిర్యాల టౌన్ కార్యదర్శి గట్టు మహేందర్,ఎ.అభినవ్ (నస్పూర్),బోయిరే రమాదేవి, జునగరి అశ్విని తదితరులు ఉన్నారు.

**కొత్త పార్టీ కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు..**




ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (అంబేద్కర్--మార్క్స్)లిసీపీఎం (ఏఎం)రి పేరుతో కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు వారు ప్రకటించారు.పార్టీ నిర్మాణ ప్రక్రియలో భాగంగా తాత్కాలిక కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.త్వరలో ప్లీనరీ సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు.కన్వీనింగ్ కమిటీకి జిల్లా కన్వీనర్‌గా సంకె రవిని ఎంపిక చేయగా,సభ్యులుగా దూలం శ్రీనివాస్, దాసరి రాజేశ్వరి,బోండ్ల సరిత,గట్టు మహేందర్,ఎ.అభినవ్,బోయిరే రమాదేవి, జునగరి అశ్విని తదితరులను నియమించినట్లు ప్రకటించారు.కొత్త పార్టీ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం,సామాజిక న్యాయం,కమ్యూనిస్టు విలువల పరిరక్షణ కోసం కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

## పేదల బాధే తన బాధగా..వేలాది మందికి అండగా నిలుస్తున్న డాక్టర్ బాదావత్ రవి


**కారేపల్లి,జూన్11(సూర్యరేఖ)** సింగరేణి మండలం కొత్త తండాకు చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ నిపుణుడు డాక్టర్ బాదావత్ రవి పేదలు,వికలాంగుల జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తున్నారు.సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన కష్టాలను అధిగమిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశ విదేశాల్లో వైద్య రంగంలో విశేష అనుభవం సంపాదించారు.ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ తన పుట్టిన గడ్డను,ప్రజలను మరువకుండా సమాజ సేవనే జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు.చిన్నప్పటి నుంచే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను,పేదల బాధలను దగ్గరగా చూసిన డాక్టర్ రవి,జీవితంలో ఎదిగిన తర్వాత కూడా ఆ వర్గాల అభ్యున్నతికే తన సేవలను అంకితం చేశారు.అమెరికా సహా పలు దేశాల్లో వైద్య సేవలు అందించిన ఆయన ప్రస్తుతం స్వగ్రామ ప్రాంత ప్రజలకు సేవలందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.ముఖ్యంగా నడవలేని వికలాంగులు, ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారు, చిన్నారులు,వృద్ధులకు తిరిగి నడిచే అవకాశాన్ని కల్పించాలనే లక్ష్యంతో “మిషన్ వాక్” కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం,ప్రత్యేక పరికరాలు,పునరావాస విధానాలను వినియోగించి వికలాంగులకు కొత్త జీవితాన్ని అందిస్తున్నారు.జీవితాంతం మంచానికే పరిమితమవుతామని భావించిన అనేక మంది వికలాంగులు తిరిగి తమ కాళ్లపై నిలబడేలా చేయడంలో డాక్టర్ రవి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక వికలాంగుడు తొలిసారి తన కాళ్లపై నిలబడినప్పుడు వారి కుటుంబ సభ్యుల కళ్లలో కనిపించే ఆనందమే తనకు అతిపెద్ద బహుమతి అని ఆయన చెబుతుంటారు.వైద్య సేవలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు



ఉచిత వైద్య సేవలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వికలాంగులకు సహాయక పరికరాల పంపిణీ, విద్యార్థులకు ప్రోత్సాహం, అవసరమైన వారికి ఆర్థిక సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నగరాలకు పరిమితం కాకుండా గ్రామాలు,తండాలకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని సహాయం చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొత్త తండా వంటి చిన్న గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి వేలాది మంది జీవితాల్లో మార్పు తీసుకురావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా మారింది.ప్రచారం కోసం కాకుండా సేవే లక్ష్యంగా ప్రజల కోసం పనిచేస్తున్న డాక్టర్ బాదావత్ రవి పేదల ఆశాకిరణంగా,వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మానవతావాదిగా గుర్తింపు పొందుతున్నారు.ఆయన సేవలు మరింత విస్తరించి లక్షలాది మంది జీవితాల్లో సంతోషం నింపాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## గ్రంథాలయం,స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రికి యువత వినతి..

**చెన్నూర్,జూన్11(సూర్యరేఖ)** రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భీమారం పర్యటన సందర్భంగా మండల యువత ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.భీమారం మండలంలో ప్రభుత్వ గ్రంథాలయం లేకపోవడంతో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలైన ప్రతిసారి నిరుద్యోగ యువత ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తోందని వివరించారు .మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా గ్రంథాలయం ,స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి భీమారంలో గ్రంథాలయం ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు.యువతకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో భీమారం యువత మంత్రి స్పందనపై హర్షం వ్యక్తం చేశారు.



## ఈనెల 15న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశాల డ్రా..

**మంచిర్యాల,జూన్11(సూర్యరేఖ)** 2026--27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్(బిఎఎస్)పథకం కింద 1వ తరగతి,5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే డ్రా కార్యక్రమాన్ని ఈనెల 15న నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద జిల్లాలో 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 91 సీట్లు,5వ తరగతి (రెసిడెన్షియల్)లో 92 సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించగా,1వ తరగతికి 105 దరఖాస్తులు,5వ తరగతికి 130 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్,కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ డ్రా ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం జూన్ 15న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో జరుగుతుందని పేర్కొన్నారు.ప్రవేశాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించబడుతుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు తప్పనిసరిగా హాజరై డ్రా ప్రక్రియను వీక్షించాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కోరారు.

## పోలంపల్లిలో బడిబాట కార్యక్రమం నిర్వహణ

**కారేపల్లి,జూన్11(సూర్యరేఖ)** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి విద్యాభ్యాసం కొనసాగిస్తేనే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పూర్తి ప్రయోజనం పొందగలరని పోలంపల్లి తండా సర్పంచ్ దారావత్ హేమలత అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచే విద్యార్థులకు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ,అందుకు తగిన స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన విద్యా వాతావరణం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకం వంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, సూపర్ సర్పంచ్ సర్వన్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## విప్లవ వీరుడు రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి వేడుకలు..

**మందమర్రి,జూన్11(సూర్యరేఖ)** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి వేడుకలను సింగరేణి మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి ఉద్యోగి రాజేష్ ప్యివ్ హల్,రాణి ప్యివ్ హల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిస్మిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బిస్మిల్ సేవలను స్మరించుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రామ్ ప్రసాద్ బిస్మిల్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహనీయు డని పేర్కొన్నారు.1897జూన్ 11న ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలతో పెరిగారని తెలిపారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మణిపురి కుట్ర,కాకోరీ కుట్ర వంటి విప్లవాత్మక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. బిస్మిల్ కేవలం విప్లవకారుడే కాకుండా హిందీ,ఉర్దూ భాషల్లో గొప్ప కవి,రచయితగా కూడా పేరు తెచ్చుకున్నారని తెలిపారు.”సర్ఫరోషీకీ తమన్నా” వంటి దేశభక్తి గీతాల ద్వారా యువతలో జాతీయ చైతన్యాన్ని రగిలించారని పేర్కొన్నారు.ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, దేశభక్తి,త్యాగనిరతి,ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు.



# సింగరేణి బకాయిల విడుదలపై ఉపముఖ్యమంత్రి స్పష్టతనివ్వాలి..





సీఐటీయూ

**మంచిర్యాల,జూన్11(సూర్యరేఖ)** సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలపై శ్రీరాంపూర్‌లో నిర్వహించనున్న సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టమైన ప్రకటన చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.గురువారం ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఈనెల13,14 తేదీల్లో జరగనున్న ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసీడబ్ల్యుఎఫ్)ప్రిపరేటరీ వర్కింగ్ కమిటీ సమావేశాల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ...సింగరేణి కార్మికులకు స్వంతింటి కల, అలవెన్సులపై ఆదాయపన్ను మినహాయింపు, పెండింగ్ బకాయిల చెల్లింపు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ల అమలు కార్మిక హక్కులకు విఘాతం కలిగించేలా ఉందని, వాటిని అడ్డుకోవడానికి కార్మిక సంఘాలన్నింటినీ ఐక్యం చేసి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే సమావేశాల్లో మెరుగైన వేజ్ బోర్డు సాధన, లేబర్ కోడ్ల రద్దు, కోల్ ఇండియా,సింగరేణి పరిరక్షణ వంటి అంశాలపై కీలక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.కార్మిక సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని పేర్కొంటూ,ఎన్నికల నేపథ్యంలో కొన్ని సంఘాలు ఒంటరిగా సమ్మె నోటీసులు ఇవ్వడం కార్మిక ఐక్యతకు భంగం కలిగించే చర్యగా అభివర్ణించారు.ఆర్టీసీ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడి సాధించిన విజయాలను గుర్తు చేస్తూ, సింగరేణిలోనూ అదే తరహా ఐక్యత అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఫిట్ కమిటీ కార్యదర్శి బద్రి ఆదర్శ్,సహాయ కార్యదర్శి చీకటి వంశీ, ఉపాధ్యక్షుడు లింగాల సత్యనారాయణ, ఆర్గనైజర్ చైతన్యరెడ్డి,సోషల్ మీడియా ఇన్‌చార్జి కలవల శ్రీనివాస్,కోడిమల్ల శ్రీనివాస్,సాదుల ప్రశాంత్‌తో పాటు పలువురు గని కార్మికులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ లో పర్యటించిన

లోకాయుక్త కోర్టు నిజనిర్ధారణ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి,ఇన్స్పెక్టర్ మహేందర్







**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో ఏళ్లకొద్ది నెలకొన్నటువంటి పలు తీవ్రమైన సమస్యలపై ఆయా ప్రభుత్వాల ,ఆయా శాఖల అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసి విసిగిపోయి. 2024వ సంవత్సరంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ లోకాయుక్త కోర్టును ఆశ్రయించింది.ఈ మేరకు గురువారం ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ లోకాయుక్త కోర్టు డిప్యూటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి,ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి,ల ప్రతినిధి బృందం పర్యటించింది.ఫిర్యాదు మేరకు బాధ్యులుగా ఉన్న హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో అసోసియేషన్ సభ్యుల సమక్షంలో నిజనిర్ధారణ కమిషన్ అధికారులు లేఔట్ లో సమస్యల గురించి నిశితంగా పరిశీలించారు. లేఔట్ లో పలు సమస్యల పరిష్కారానికై కొంత మంది పెద్దల న్యాయ సలహాల మేరకు లోకాయుక్త కోర్టును ఆశ్రయించిన అసోసియేషన్ సభ్యులు హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి,బాధ్యులను చేస్తూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు తదుపరి లోకాయుక్త కోర్టు ఫిర్యాదారుని వాదనలకు అనుమతి ఇచ్చి పలు వాయిదాలకు ఆహ్వానించింది.అసోసియేషన్ సభ్యులు పలు వాయిదాలకు హాజరై లేఔట్ లో సమస్యల తీవ్రతను కోర్టు వారికి వివరించడం జరిగింది.సమస్యను తెలుసుకున్న లోకాయుక్త కోర్టువారు బాధ్యులుగా చేర్చబడిన హెచ్ఎండిఏకి, జిహెచ్ఎంసికి, నోటీసులు పంపించి వారి తరపున వివరణ కోరడం జరిగింది.ఈ వాయిదాలు జరుగుతున్న నేపథ్యంలోనే లోకాయుక్త కోర్టు వారు జోక్యం చేసుకొని ఇరువురి శాఖలపై ఆగ్రహించిన తదుపరి (హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి) కొంత హడావుడి చేసి సమస్యలపై శ్రద్ధ పెట్టినట్లు కొంతమేరకు రోడ్లు బ్లాక్ టాప్ వేయడం, పొంగిపోయే డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ ను బాగు చేయటం, కొంతమంది పారిశుద్ధ్య కార్మికులను నియమించడం, కొత్త వీధి దీపాలు అమర్చడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. దీనికి అనుగుణంగా ఈరోజు లోకాయుక్త కోర్టు డిప్యూటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి , లోకాయుక్త ఇన్స్పెక్టర్ మహేందర్ లు లేఔట్ లో ప్రస్తుత పరిస్థితులను అసోసియేషన్ సభ్యుల సమక్షంలో పరిశీలించడం జరిగింది.ఈ పరిశీల నేపథ్యంలో జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ డిసి శైలజ , టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి , హెచ్ఎండిఏ డి ఈ సత్య ప్రసాద్, ఏ.ఈ. వెంకటేష్ లు పాల్గొని లేఅవుట్లో ప్రస్తుత పరిస్థితులను లోకాయుక్త వారికి వివరించడం జరిగింది.నిజనిర్ధారణ కమిషన్ లేఔట్ లో పూర్తి పరిశీలన అనంతరం పూర్తి నివేదిక తయారుచేసి కోర్టు వారు ముందు పొందుపరచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి , అసోసియేషన్ సభ్యులు:రవీందర్ రెడ్డి ,చంద్రశేఖర్ ,నరోత్తం రెడ్డి ,మాధవ రెడ్డి ,కమల్ , అల్లం శివప్రసాద్ , సుమన్ , కోటేశ్వరరావు ,మల్లికార్జున్ ,ఆదిత్య ,సంతోష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,జూన్11(సూర్యరేఖ)** ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రతశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రతశాఖ అధికారి వాసురాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు.ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ఎస్ఎస్ఎఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై దారుణానికి పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష పడాలి..

బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్



**కారేపల్లి,జూన్11(సూర్యరేఖ)** ఖమ్మం నగరంలో 12ఏళ్ల బాలికపై జరిగిన అమానుష ఘటనను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ తీవ్రంగా ఖండించారు. చిన్నారి జీవితాన్ని ఛిద్రమయ్యేలా చేసిన ఇటువంటి దారుణ ఘటనలకు నాగరిక సమాజంలో స్థానం లేదని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనలో నిందితుడు ఏ రాజకీయ పార్టీకి చెందినవాడైనా, ఎంతటి ప్రభావశీలుడైనా చట్టం ముందు తలవంచా ల్సిందేనని స్పష్టం చేశారు.నేరానికి రాజకీయ రంగు ఆపాదించడం సరికాదని,నేరస్థుడు కేవలం నేరస్థుడేనని వ్యాఖ్యానించారు.బాధిత బాలికకు మెరుగైన వైద్యం,పూర్తి భద్రతతో పాటు న్యాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నిందితుడిని రక్షించేందుకు,దర్యాప్తును ప్రభావితం చేసేందుకు లేదా బాధిత కుటుంబంపై ఒత్తిడి తీసుకురావ డానికి ఎవరైనా ప్రయత్నించి ఉంటే, వారు ఏ పార్టీకి చెందిన వారైనా వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నేరం చేసిన వ్యక్తితో పాటు నేరస్థుడిని కాపాడే ప్రయత్నం చేసినవారు కూడా చట్టం ముందు జవాబు చెప్పాల్సిందేననే సందేశం సమాజానికి వెళ్లాలని అన్నారు. బాధిత కుటుంబానికి తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తూ, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతి నిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ కార్యకర్త పార్థివ దేహానికి నివాళులు..

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..

డాక్టర్ మోహన్ నాయక్...





**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జీడి భూమాగౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,డాక్టర్ మోహన్ నాయక్,లు హాజరై అంతిమయాత్రలో పాల్గొని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంచి కార్యకర్తను కోల్పోయామని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.అలాగే కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు.

## అవయదానం చేసి ఐదుగురి జీవితాల్లో వెలుగు..





**నిజాంపేట,జూన్11(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన జీడి భూమాగౌడ్ (63) గత రెండు రోజుల క్రితం తల తిరిగి కింద పడిపోవడం జరిగింది.కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్సకు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.అక్కడ వైద్యం అందించిన డాక్టర్లు భూమాగౌడ్ కు బ్రెయిన్ డెడ్ అయినట్లు నిర్ధారించారు.ఈ విషయం తెలుసుకున్న జీవన్ దాస్ వైద్య బృందం కుమారుడు సాయికుమార్ వారి కుటుంబ సభ్యులకు అవయదానంపై అవగాహన కల్పించి అంగీకరించడంతో రెండు కిడ్నీలో కాలేయం సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు శాస్త్ర చికిత్స ద్వారా అమర్చారు .రెండు కంటి కార్నియాలను సేకరించి చూపు లేని వారికి అందించామన్నారు. అవయదానం చేసి ఐదుగురి జీవితాల్లో వెలుగు నింపిన భూమాగౌడ్ వారి కుటుంబ సభ్యులను అభినందించారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవాలి..







**రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల,జూన్11(సూర్యరేఖ)** అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని చెన్నూర్ అటవీ రేంజ్ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి,అటవీ డివిజన్ అధికారి, గ్రామాల సర్పంచ్ లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం కొరకు అటవీ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలోని మొసళ్ళ పార్క్,ఇతర ప్రాంతాలను పర్యాటకుల కొరకు తీర్చిదిద్దాలని ,తద్వారా పర్యాటక ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.గత సంవత్సరం కంటే ఈసారి అధిక దిగుబడి వచ్చిందని,దాదాపు 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిర్ణీత తేది కంటే ముందుగానే లారీలు,హమాలి సమస్యలను పరిష్కరించుకుంటూ వేగంగా కొనుగోలు చేయడం జరిగిందని,అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇండ్లు,2వ విడతలో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మంది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అటవీ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని,జిల్లాలో కమ్యూనిటీ ప్రాంతాలు,అటవీ ప్రాంతాలలో మొక్కలు నాటాలని తెలిపారు.జిల్లాలో మైనింగ్ ప్రాంతాలు అధికంగా ఉన్నాయని,వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు, ప్రకృతిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కొనసాగుతున్న జర్మన్ భాషా శిక్షణ తరగతులను ఉపాధి కల్పనశాఖ అధికారి రవికృష్ణ,సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సింగరేణి అధికారులతో కలిసి సందర్శించి తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంజీనియం ప్రీస్కూల్ ప్రారంభం..

**చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య..**

**చైర్మన్ జైదీప్ రావు,డైరెక్టర్ విష్ణు**






**శేరిలింగంపల్లి,జూన్11(సూర్యరేఖ)** శేరిలింగంపల్లి నియోజకవర్గం,చందానగర్,హుడా కాలనీ ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ రోడ్ సమీపంలోని ఎమ్ఎస్ కార్ సర్వీస్ ఎదురుగా 2026-27 నూతన విద్యా సంవత్సరం సందర్భంగా గురువారం ఇంజీనియం ప్రీస్కూల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంజీనియం ప్రీస్కూల్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోనా జైదీప్ రావు , డైరెక్టర్ విష్ణు మాట్లాడుతూ...చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యను అందించడమే ఇంజీనియం ప్రీస్కూల్ ప్రధాన లక్ష్యమని,సమగ్ర అభివృద్ధికి ప్రాదాన్యత పిల్లలలో విద్యాభ్యాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత,సామాజిక భాధ్యత,నాయకత్వ లక్షణాలు పెంపొందేలా సమగ్ర ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఆటలు,పాటలు, అనుభవపూర్వక కార్యకలాపాలు చేస్తున్నామని,దీని ద్వారా చిన్నారులు ఆనందంగా నేర్చుకుంటూ మానసిక, శారీరక,భావోద్వేగ పరంగా అభివృద్ధి చెందుతారని వివరించారు.అర్హత కలిగిన,అనుభవజ్యులైన, చిన్నారుల పట్ల అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తుందని తెలిపారు.విద్యతో పాటు మంచివిలువలు ,క్రమశిక్షణ,పరస్పర గౌరవం, జీవిత నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహస్తున్నట్లు తెలిపారు.ప్రతిభకు ప్రోత్సాహం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు చిత్రలేఖనం,సంగీతం,నృత్యం, కథల వినిపింపు,యోగా,వివిధ సృజనాత్మక, కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి చిన్నారిని ప్రత్యేకంగా గుర్తించి వారి ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని చెప్పారు.తల్లిదండ్రులు నమ్మకానికి భరోసా తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు విషయంలో పూర్తి నమ్మకంతో ఇంజీనియం ప్రీస్కూల్ ను ఎంపిక చేసుకోవచ్చని పిల్లలకు విద్య, సంస్కారం,వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ప్రతి అంశంలో తమ సంస్థ పూర్తి భాధ్యతతో ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి చిన్నారి విజయం వెనుక బలమైన పునాది అవసరమని ఆపునాదిని నిర్మించేందుకు ఇంజీనియం ప్రీస్కూల్ కట్టుబడిఉందని మీ పిల్లల భవిష్యత్తు మా చేతుల్లో సురక్షితంగా ఉంటుందని తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఉత్తమ విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతామని చైర్మన్,డైరెక్టర్ తెలిపారు.

## నూతన పంచాయతీ భవనం మంజూరు చేయాలి..

**సర్పంచ్ సారంగి అనూష**



**కంగ్టి,జూన్11(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ముర్కుంజాల్ గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరింది. గ్రామపంచాయతీ సిబ్బంది భయంభయంగానే పరిపాలన కొనసాగిస్తున్నారు.భవనం శిథిలావస్థకు చేరడం,ఇరుకుగా సరైన సౌకర్యాలు లేకపోవడంతో పాలకవర్గ సభ్యులు,అధికారులు పలు సమస్యలు ఎదుర్కొన్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో భవనం ఉరవడం,పెచ్చులూడుతుండడం సిబ్బంది కూర్చోవడానికి గదులు లేక ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.పాలకవర్గ సమావేశాలు సైతం భవనం ఆవరణలో నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఉంది.నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేయాలని ఎంపీడీవో లక్ష్మణ్ ను సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్,ఉపసర్పంచ్ విజయ్ పాటిల్,పాలకవర్గ సభ్యులు తీర్మానాన్ని ఎంపీడీవోకు అందజేయడం జరిగింది అన్నారు.

## ఓంకార్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,జూన్11(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో లక్ష్మీనారాయణ నగర్ లో ఓంకార్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి. ఎస్.ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందుబాటు ధరల్లో అందించాలని నిర్వాహకులకు సూచిస్తూ, సర్వీసింగ్ సెంటర్లోని అత్యాధునిక యంత్రాలను,సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించి,యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ,బీజేపీ సీనియర్ నాయకులు రేవు నర్సింహా కురుమ,సర్వీస్ సెంటర్ నిర్వహకులు చింతకుంట్ల అనిల్ రెడ్డి,చింతకుంట్ల పవన్ కుమార్ రెడ్డి,జైపాల్ రెడ్డి,జితేందర్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం పక్షోత్సవాలు..

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమైన యోగా క్లాసులు..**

**ఈక్లాస్ ను డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్**





**ఖమ్మం,జూన్11(సూర్యరేఖ)**అంతర్జాతీయ యోగా దినోత్సవం పక్షోత్సవాల సందర్భంగా ఖమ్మం యోగా ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణరావు యోగా మాస్టర్ బహారలీ యోగా, ధ్యానం, ప్రాణాయామంల గురించి శ్లోకాలతో క్లాస్ నిర్వహించారు.కార్యక్రమంలో యోగా మాస్టర్స్ బాలరాజా,దామస్వరూప,సంధ్య,వెంకట్ రాములు,డాక్టర్ సురేష్,చంద్రశేఖర్,మానుకొండ శివకుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణకు ఏవో కారుమంచి శ్రీనివాసరావు,వెంకన్న సహకారంతో ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేశారు.

## మొక్కలు నాటి హరితహారానికి మద్దతు తెలిపిన గడ్డం వినోద్ వెంకటస్వామి



**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)**ప్రజాపాలన--ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని బెల్లంపల్లి అటవీ సముదాయాన్ని సందర్శించిన బెల్లంపల్లి శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటి హరితహారానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా అటవీ సముదాయంలో నిర్మించిన ర్యాపిడ్ రెస్క్యూ బృందం నూతన భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ర్యాపిడ్ రెస్క్యూ బృందానికి కేటాయించిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అటవీ రేంజ్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అటవీ విభాగాధికారి, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్,ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. అటవీ సంపద పరిరక్షణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ర్యాపిడ్ రెస్క్యూ బృందం సేవలు ఉపయోగపడతాయని తెలిపారు.

# పోలీస్ స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించాలి..





## ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పారదర్శక విచారణ నిర్వహించాలి..

**బెల్లంపల్లి,జూన్11(సూర్యరేఖ)** దేవాపూర్,పోలీస్ అధికారులు ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.గురువారం మంచిర్యాల జోన్ పరిధిలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి స్టేషన్ నిర్వహణ తీరును సమీక్షించారు. స్టేషన్‌కు చేరుకున్న అనంతరం పరిసరాలను పరిశీలించిన కమిషనర్ రిసెప్షన్ విభాగం,సమాచార సాంకేతిక విభాగం సిబ్బంది,ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించి వారి విధుల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు,వివిధ కేసులకు సంబంధించిన నమోదులు,పెండింగ్ కేసుల వివరాలు,ఇతర పరిపాలనా అంశాలను పరిశీలించారు.స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించబడేలా చూడాలని,ఎలాంటి పెండింగ్‌లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అంశాన్ని సక్రమంగా నమోదు చేయడం ద్వారా పోలీస్ శాఖ పనితీరుపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు,ఫిర్యాదుదారులు మరియు సాధారణ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,వారికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు ప్రశాంతమైన,ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ఓర్పుతో విని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించడం ద్వారా నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. విధుల్లో ఉన్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన భద్రతా పరికరాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఈ తనిఖీ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాల గురించి తెలుసుకున్న కమిషనర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు ..





## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ లోని బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలోని సమస్యలపై ఆయన బస్తీ నాయకులతో కలిసి పర్యటించారు.భూగర్భ,డ్రైనేజీ వ్యవస్థ,పైప్ లైన్లు,నూతన సిసి రోడ్లు,ప్యాచ్ వర్క్,ఎలక్ట్రిక్ కేబుల్ లైన్ సమస్యలపై బస్తీవాసుల



సమస్యలు తెలుసుకుంటూ సుదీర్ఘంగా పర్యటించారు.ఈ మేరకు సంబంధిత అధికారితో మాట్లాడారు.వీలైనంత త్వరగా నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతావని,అదేవిధంగా మాన్యువల్ కవర్స్ డామేజ్ పైప్ లైన్స్ పనులపై దృష్టి సాధించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు.డివిజన్ వ్యాప్తంగా మౌలిక వసుతుల కల్పనకు అధిక ప్రాధన్యతనిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోద పాండుయాదవ్,సీనియర్ నాయకులు రావుల భాస్కర్,సంతూగౌడ్, కొవ్వాకుల బాబు,కృష్ణ,రవి, శివరాజ్, గోపాల్, గుణవంతరావు,బుగ్గయ్య,గాంధీ,రాజుస్వామి,మల్లికార్జున్,కిరణ్,రమేష్,రమేష్ యాదవ్, మారుతి, నిరంజన్, అర్జున్, లక్ష్మమ్మ, వెంకటమ్మ,స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో అవకతవకల ఆరోపణలపై ఉన్నతాధికారుల విచారణ..





**మరిపెడ,జూన్11(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళ ఊకల్ గ్రామంలోని ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో జిల్లా అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు.తాళ్ళ ఊకల్ గ్రామానికి చెందిన పలువురు రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తూ తమ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ ఫిర్యాదులపై స్పందించిన అధికారులు విచారణకు ఆదేశించగా,ఏపీడీ శ్రీనివాసరావు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు, గ్రామస్తుల సమక్షంలో ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించారు. విచారణ సందర్భంగా రైతుల వాదనలను విన్న ఆయన, కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నుంచి కూడా వివరణ తీసుకున్నారు.కేంద్రంలో నిర్వహణ తీరును పరిశీలించి,సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏపీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ...రైతులు చేసిన ప్రతి ఆరోపణను నిష్పక్షపాతంగా పరిశీలించి సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పెట్ల శ్రీనివాస్,ఏపీఎం అలివేలు మంగమ్మ,సీసీ భాషిపంగు శ్రీరాములు, సిబ్బంది,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదును విజయవంతం చేస్తాం..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్11 (సూర్యరేఖ)**నాంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సి.హెచ్.ఆనంద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆపార్టీ నాంపల్లి నియోజకవర్గం,ఆసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షులు సీ.లక్ష్మినారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నాంపల్లి నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జిగా నియమితులైన షేక్ అబ్దుల్లా సోహిల్ పాల్గొని పరస్పర పరిచయం చేసుకొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాంపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి షేక్ అబ్దుల్లా సోహిల్ పిలుపునిచ్చారు.ప్రతి బస్తీ,కాలనీలలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఒకే తాటిపైకి వచ్చి సమన్వయంతో పనిచేసి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు.పార్టీ సిద్ధాంతాలను,బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు.పార్టీకి కార్యకర్తలే అసలైన వెన్నెముకఅని వారి కష్టాన్ని గుర్తిస్తూ రాబోయే రోజుల్లో సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రజాక్షేత్రంలో కార్యకర్తలు ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.

## సుస్మితకు సోషియాలజీలో డాక్టరేట్..




**హైదరాబాద్,జూన్11(సూర్యరేఖ)**

హైదరాబాదులోని ఉత్తరాధునిక దూరనులపై చేసిన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో శ్రీమతి సుష్మితకు పిహెచ్డి పట్టాను ప్రధానం చేశారు. “ది పోస్ట్మోడర్న్ కండిషన్ ట్రెయిట్స్,ట్రెండ్స్ అండ్ ఇంప్లికేషన్స్--ఎ డిస్క్రిప్టివ్ స్టడీ ఆఫ్ హైదరాబాద్ సిటీ”అనే పేరుతో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్డి పట్టా లభించింది.మీ అధ్యయనం డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేని పర్యవేక్షణలో జరిగింది .హైదరాబాద్ నేపథ్యంలో ఉత్తరాధునిక వాదంపై జరిగిన మొట్టమొదటి సమగ్ర సామాజిక పరిశోధనలలో ఒకటిగా ఈ పరిశోధన గుర్తింపు పొందింది. అనుభవపూర్వకమైన పద్ధతిని అనుసరించి, సుష్మిత ఉత్తరాధునిక జీవితంలో పరిణామం చెందుతున్న లక్షణాలను,ధోరణులను పరిశీలించారు. ఇటీవలి సంవత్సరాలలో సాంస్కృతిక,సామాజిక అంశాలు ఏ విధంగా గణనీయమైన పరివర్తనకు గురయ్యాయో ఆమె నమోదు చేశారు.జీవనశైలి, మీడియా,సామాజిక పరస్పర చర్యలలో కొత్త నమూనాలను ప్రతిబింబిస్తూ,హైదరాబాద్‌లోని ఉత్తరాధునిక పరిస్థితి గణనీయంగా మారిందని ఆమె పరిశోధన ఫలితాలు వెల్లడిస్తున్నాయి.ఈ అధ్యయనం విద్యాపరమైన చర్చలకు దోహదపడటమే కాకుండా, సమకాలీన పట్టణ సమాజానికి అందిస్తుంది.ఈ కృషి ఒక విశిష్టమైన, మౌలికమైన కృషిగా నిలుస్తుంది,ఇది సిద్ధాంతాన్ని వాస్తవ జీవితాలతో అనుసంధానించే వివరణాత్మక వృత్తాంతాన్ని అందిస్తుంది.

## వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి..

### వర్షాకాలం నేపథ్యంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కీలక సూచనలు






**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)**

వర్షాకాలంలో ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హైడ్రా, ఇంజనీరింగ్ విభాగం,టౌన్ ప్లానింగ్ విభాగం, ప్రాజెక్ట్ విభాగ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.నాలాలపై ఎక్కడైనా కప్పులు లేకుండా ప్రమాదకరంగా ఉంటే గుర్తించి జీహెచ్ఎంసి అధికారులు వాటిని బాగు చేయాలన్నారు . జలమండలికి చెందిన పనులు అయితే ఆ శాఖ అధికారులకు తెలియజేయాలని చెప్పారు.రోడ్ల పై నీరు నిల్వ ఉండే చోట్ల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.వాహనదారులు, ప్రజలు, పాదచారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షాలు ఉప్పుడే సందర్భాలలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.ఎక్కడ ఎవరు నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు.చెత్తాచెదారం వేయడం వలన వర్షాకాలంలో మ్యాన్ హోళ్ళు,నాళాలు పొంగి కాలనీలలో వరద ముంపు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.నగర పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు.ఇంటిని ఎలా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అదేవిధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు

# అశ్రు నాయనాల మధ్య డాక్టర్ కంభం వెంకట్ రాజ్ అంత్యక్రియలు..





నివాళులు అర్పించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్,ఎంపీ ఈటల రాజేందర్,కాసాని జ్ఞానేశ్వర్

**మేడ్చల్,జూన్11(సూర్యరేఖ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంభం వెంకట్ రాజ్ గురువారం ఉదయం తెల్లవారుజామున నగరంలోని తన నివాసంలో గుండెపోటుతో మరణించారు.అనంతరం కుటుంబ సభ్యులు మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ఉన్న వారి వ్యవసాయ క్షేత్రానికి భౌతికకాయని తరలించారు.విషయం తెలుసుకున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, ఎంపీ ఈటల రాజేందర్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ కాసానికి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విచ్చేసి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ...పూడూరు గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.డాక్టర్ కంభం వెంకట్ రాజ్ మృతి పూడూరు గ్రామస్తులతోపాటు మేడ్చల్ మండల ప్రజలు,కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు.పూడూరు గ్రామంలో ఎన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు.పూడూరు-కిష్టాపూర్ పేరుతో డివిజన్ ఏర్పాటుకు సైతం విశేషంగా కృషి చేశారని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిన్నంగి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి,శామీర్ పేట,పూడూరు సొసైటీ మాజీ చైర్మన్ లు పెంట రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు పీసరి శ్రీనివాస్ రెడ్డి,బాబు యాదవ్,దేవేందర్ రెడ్డి,సింగరేణి సుగుణమ్మ,దుడ్డు సంజీవరావు,బండారి నరేందర్,మాజీ ఎంపీటీసీ సింగరేణి పోచయ్య,నీరుడి రఘు,బాల మల్లేష్,ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,కౌన్సిలర్ ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి,ఎండీ ఆరిఫ్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,సద్ది సుదర్శన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్,మాజీ వార్డు సభ్యులు కోలా వెంకటేష్,శేఖర్ రెడ్డి,హన్మంత్ రెడ్డి,శేషి కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు అంతర్జాతీయ అవకాశాల దిశగా జర్మన్ భాషా శిక్షణ



ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**మందమర్రి,జూన్11(సూర్యరేఖ)** యువతకు విదేశీ ఉపాధి,ఉన్నత విద్య అవకాశాలను అందు బాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం సందర్శించారు.టామ్ కామ్ ఆధ్వర్యంలో,సింగరేణి సంస్థ సహకారంతో కొనసాగుతున్న ఈ శిక్షణ కేంద్రాన్ని ఎంపీతో పాటు జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్,రాష్ట్ర రైతు సమితి చైర్మన్ అవినాష్‌తో కలిసి పరిశీలిం చారు.ఈ సందర్భంగా సింగరేణి జీఎం ఎన్. రాధాకృష్ణ అతిథులకు స్వాగతం పలికారు. శిక్షణ పొందుతున్న యువతతో మమేకమైన ప్రజాప్రతి నిధులు,కోర్సు నిర్వహణ విధానం,శిక్షణ ఫలితా లపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులు తమ అనుభవాలను, భవిష్యత్ ఆశయాలను వారితో పంచుకున్నారు. అనంతరం ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ... ప్రపంచీకరణ యుగంలో విదేశీ భాషలపై పట్టు సాధించడం యువతకు అనేక అవకాశాల తలుపులు తెరుస్తుందని అన్నారు .ముఖ్యంగా జర్మన్ భాష నేర్చుకోవడం ద్వారా జర్మనీ సహా యూరప్ దేశాల్లో ఉద్యోగాలు,ఉన్నత విద్య అవకాశాలను సులభంగా పొందవచ్చని పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలను లక్ష్యంగా చేసుకుని యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించా రు.ఈ శిక్షణ కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు బలమైన పునాదివేస్తాయని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని ఎక్కువ మంది వినియోగిం చుకోవాలని ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలి..

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య




**మరిపెడ,జూన్11(సూర్యరేఖ)** పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లను పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ విస్తృతస్థాయి సమావేషానికి సంఘం మండల కార్యదర్శి బాణాల రాజన్న,మండల నాయకుడు గుండగాని మధుసూదన్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. .కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోల్,డీజిల్,గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు.దీంతో రెక్కల కష్టంపై ఆధారపడి జీవించే వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.భూమిలేని వ్యవసాయ కార్మికులకు ప్రతి సంవత్సరం రూ.12 వేల ఆర్థిక సాయం, మహిళలకు నెలకు రూ.2,500, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 150 రోజుల పని కల్పించి రోజువారీ కూలిని రూ.400కు పెంచాలని కోరారు.పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి అవకాశాలు కల్పించాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,రేకుల ఇళ్లలో నివసిస్తున్న కార్మికులకు స్లాబ్ నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేసి వాటి మొత్తాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో గ్రామ నాయకులు తాడూరి వీరేంకులు,వ్యవసాయ కూలీల గుంపు మేస్త్రీలు బత్యం వీరన్న,బత్యం స్వరూప,గాడిపెల్లి ఉపేంద్ర,దుండి నరసమ్మ,షేక్ సైదులు,షేక్ జానీ,వంగూరు ఎలేంద్ర,ఆలేటి భారతమ్మ,ఉర్లుగొండ పద్మ,కండి రజిత, దుండి ముత్తిలింగమ్మ,ఐనాల ఎల్లమ్మ,వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మేధావుల సమ్మేళనం జయప్రదం చేదాం..

సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు దేవర వంశీ



**నాంపల్లి,హైదరాబాద్,జూన్11 (సూర్యరేఖ)** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12ఏళ్ల సుపరిపాలన ,అభివృద్ధి,ప్రజా సంక్షేమమే అజెండాగా సికింద్రాబాద్, సిక్కువి లేజ్,గాయత్రి గార్డెన్స్ డైమండ్ పాయింట వేదికగా 12న శు క్రవారం,మధ్యాహ్నం 3.30 గంటలకు జరుగు మేధావుల సమ్మేళనం సమావేశాన్ని జయప్ర దం చెందామని భాజపా యువనా యకుడు,సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు దేవర వంశీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరు కానున్నారని పేర్కొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరిస్తూ,అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తా..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్11 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉస్మాన్ హాల్ హాజిరి,డిడిసీ కార్యదర్శి లక్ష్మణ్ సూచనల మేరకు కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఇబ్రహింబాగ్ డివిజన్ అధ్యక్షులు బోగి సాయికిరణ్ పార్టీ శ్రేణులతో లంగర్ హౌస్ డివిజన్ ప్రాంతంలో పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లంగర్ హౌస్ డివిజన్ మార్కెట్ ప్రాంతంలో నెలకొన్న మురుగు నీటి పారుదల,పేరుకుపోయిన చేత్త కుప్పల సమస్యలపై స్పందించి అధికారులతో మాట్లాడి పరిస్కారం దిశగా కృషి చేశారు.ఈ సందర్భంగా బోగి సాయికిరణ్ మాట్లాడుతూ..రానున్న బోనాల పర్వదినంను పురస్కరించుకొని ప్రజా సమస్యల పరిస్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టె సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతలు నవీన్,సమీర్,యోగేష్,జౌష,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలి..

మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి

పారిశుధ్య పనుల పరిశీలన..



**మరిపెడ,జూన్11(సూర్యరేఖ)** స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.గురువారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ 4వ వార్డులో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు.వార్డులో జరుగుతున్న చెత్త తొలగింపు,డ్రైనేజీల శు భ్రపరిచే పనులు,పారిశుధ్య నిర్వహణను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.స్వచ్ఛ మున్సిపాలిటీ లక్ష్యంతో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని,ప్రజలు కూడా పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. వార్డులో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇంటి చెత్తను రోడ్లపై,కాలువల్లో వేయకుండా మున్సిపాలిటీ చెత్త వాహనాలలో వేయాలని సూచించారు..అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పారిశుధ్యానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ పాషా,సిబ్బంది,పారిశుధ్య కార్మికులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మోదీ 12ఏళ్ల సుపరిపాలనకు ప్రత్యేక పూజలు..





**మేడ్చల్,జూన్11(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మేడ్చల్‌లోని శ్రీదాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ దేశానికి 4399 రోజుల పాటు సేవలందించిన నేపథ్యంలో ఆయన దీర్ఘాయుష్షు,సంపూర్ణ ఆరోగ్యం కలిగి దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై మరింత శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని అన్నారు.గత 12సంవత్సరాలుగా ప్రజా సంక్షేమం,అభివృద్ధి,సుపరిపాలనకు ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్,జిల్లా కోశాధికారి లవంగ శ్రీకాంత్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాగం అర్జున్,మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి,ఉపాధ్యక్షులు మైసరి రాజువంజరి,సర్వేశ్వర రెడ్డి,కార్యదర్శి డీ. సాయి,సీనియర్ నాయకులు థాత్రిక లక్ష్మణ్ వంజరి, చెరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,చీర్ల సత్యనారాయణ, వేముల సత్యనారాయణ రెడ్డి, మహేష్ గౌలికర్, జకట బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ అద్భుత అవకాశం..

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరం..

విద్యార్థులు,ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

ఈ నెల 12న మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి ఫంక్షన్ హాల్‌లో రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ ప్రారంభోత్సవం..

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాజీ గుడిపుడి నవీన్ రావు

**మరిపెడ,జూన్11(సూర్యరేఖ)** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ ఒక అద్భుత అవకాశమని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం నవీన్ రావు మాట్లాడుతూ...నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన అధ్యయనం,నాణ్యమైన శిక్షణ,సరైన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు,గ్రంథాలయాల్లో చదువుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చక్రవర్తి ఈ-క్లాస్‌రూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు,స్టడీ మెటీరియల్,నిపుణుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈనెల 12న శుక్రవారం ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ ప్రారంభోత్సవం,అవగాహన సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు,నిరుద్యోగ యువతీ యువకులు,గ్రంథాలయ పాఠకులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాల గ్రంథాలయాలను వినియోగించుకుంటున్న విద్యార్థులు,ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉచితంగా అందుబాటులోకి వస్తున్న ఈ డిజిటల్ విద్యా వేదిక ద్వారా యువత తమ లక్ష్యాలను చేరుకునేందుకు మరింత చేరువ కావచ్చని తెలిపారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ కార్యక్రమానికి విద్యార్థులు,తల్లిదండ్రులు,విద్యావేత్తలు సహకరించి



విజయవంతం చేయాలని గుడిపుడి నవీన్ రావు పిలుపునిచ్చారు.వివరాల కోసం 96760 16807 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యం..







అన్ని పార్కులను అభివృద్ధి చేస్తాం..

రూ.52లక్షలతో ఏర్పాటు చేసిన రెండు పార్కులను ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం పార్కులను అభివృద్ధి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు . రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల లో ఏర్పాటు చేసిన రెండు పార్కులను గురువారం ఆయన శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్,రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి,అర్బన్ బయోడైవర్సిటీ డైరెక్టర్ వి.వెంకటేశ్వరరావు,లతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించినప్పుడు మానసిక ప్రశాంతత ఉంటుందని గుర్తు చేశారు.ప్రజలకు మెరుగైన జీవన విధానాలను కల్పించడానికి పార్కులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉదయం,సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసుకోవడానికి,కుటుంబంతో కలిసి సేద తీరడానికి, చిన్నపిల్లలు ఆడుకోవడానికి పార్కులు అనుకూలంగా ఉంటాయన్నారు.రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ సర్కిల్ జనచైతన్య కాలనీలో రూ.29.91లక్షలతో ఒక పార్కు ,అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ సిరిమల్లెనగర్ కాలనీలో రూ. 22.34 లక్షలతో ఒక పార్కును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.ఇలాంటి పార్కులు స్థానిక ప్రజలకు, కాలనీవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ పరిధిలో ఉన్న పార్కులన్నింటినీ అందంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు సురేందర్ రెడ్డి,మల్లారెడ్డి,లతో పాటు వివిధ విభాగాల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి..

పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ





**మంచిర్యాల,జూన్11(సూర్యరేఖ)** జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ...జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయంలో త్రాగునీరు,విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణకుమారి




**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి సందర్శించారు.రంగారెడ్డి జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణకుమారి మైలార్ దేవ్ పల్లి ప్రాథమికి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి,అక్కడ అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలు,ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఓపీ సేవలు,గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు,శిశు సంక్షేమ కార్యక్రమాలు, సంపూర్ణ టీకాకరణ,కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు,అంటువ్యాధుల నియంత్రణ చర్యలు,ఎన్సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాలు,ఔషధాల నిల్వలు, రికార్డుల నిర్వహణను సమీక్షించారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో,నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ, రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.అలాగే ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.మాతా-శిశు ఆరోగ్య సూచికల మెరుగుదల,వంద శాతం టీకాకరణ, అధిక ప్రమాద గర్భిణీల గుర్తింపు పర్యవేక్షణ,క్షయవ్యాధి నియంత్రణ,రక్తపోటు,మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాల అమలులో మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు.ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి సూచించారు.

# ఉప్పర్ పల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహారీగోడను ఏర్పాటు చేయాలి..







### రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ డిమాండ్

**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** ఉప్పర్ పల్లిలో ప్రభుత్వ పాఠశాల పహారీగోడ లేకపోవడంతో విద్యార్థులు రోడ్డు ప్రమాదాల భారీన పడుతున్నార ని,తక్షణమే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రహారీగోడను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ అన్నారు.విద్యార్థులు రోడ్డు ప్రమాదాల భారీన పడకుండా చర్యలు తీసుకో వాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే,మాజీ కార్పొరేటర్ ఎన్నోసార్లు వచ్చి పరిశీలించి వెళ్లారు కానీ ప్రభుత్వ పాఠశాల మాత్రం ఎలాంటి అభివృద్ధి కాలేదని అన్నారు.పాఠశాలలో మంచినీటి సమస్య క్లాస్ రూమ్ లు సరైన విధంగా లేవన్నారు.బాత్ రూంల సదుపాయాలు సరిగా లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువమోర్చా నాయకుడు విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి..







### ఎస్ఐఆర్ ముసుగులో ఓటర్ల తొలగింపును తిప్పికొట్టాలి..

### మంత్రి వివేక్,ఎంపీ వంశీకృష్ణ

**మందమర్రి,జూన్11(సూర్యరేఖ)** ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల తొలగింపుకు చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని రాష్ట్ర కార్మిక,మైనింగ్ ఉ ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పిలుపునిచ్చారు.మందమర్రి మండలం లోని గద్దెరాగడి ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్ ముసుగులో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓటర్ల పేర్లను తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించి,అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభు త్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, చెన్నూరు నియోజకవర్గంలో త్వరలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపా రు. ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. .ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం గా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను ఖండించారు .రాష్ట్ర ప్రభుత్వం యువత ఉపాధికి ప్రాధాన్యత ఇస్తోంద ని, ఏటీసీ కేంద్రాలు,టామ్‌కామ్ ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్,కాంగ్రెస్ నాయకులు,బూత్ లెవల్ ఏజెంట్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి,హిల్ రిడ్జ్ విల్లాస్‌లో నేపాలీ గ్యాంగ్ దొంగతనం కేసును చేదించిన పోలీసులు





**శేరిలింగంపల్లి,జూన్11(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో ఉన్న ఒక విల్లాలో,అందులో నివసించేవారు లేని సమయంలో ఒక నేపాలీ దంపతులు దొంగతనానికి పాల్పడిన ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు నిందితులను పట్టుకొని వారిని కటకటాల్లోకి తరలించారు.ఈ మేరకు వివరాలను పోలీసులు వెల్లడించారు. నేపాల్ కైలాలి జిల్లా కర్నాలి ప్రావిన్స్ కు చెందిన కమల్ షాహి(32),నేపాల్ సుర్ఖేత్ జిల్లా కర్నాలి ప్రావిన్స్ విమలా షాహి అలియాస్ బిమలా షాహి,కమల్ షాహి భార్య (కటక్ బహదూర్ షాహి,మాయా దేవి షాహిల కుమార్తె),నేపాల్ కైలాలి జిల్లా కర్నాలి ప్రావిన్స్ కల్పనా షాహి(26)లు దొంగతనాలకు పాల్పడుతున్నారు. విలాసవంతమైన విల్లాలలో నివసించే ఉన్నత వృత్తి నిపుణులను లక్ష్యంగా చేసుకుని,వారి ఇళ్లలోకి పనివాళ్లను చేర్చుకుని,ఇంట్లో ఎవరూ లేని సమయంలో అవకాశంగా ఇంటి తలుపులు, లాకర్లు పగలగొట్టి బంగారం,నగదు,ఇతర విలువైన వస్తువులను దొంగిలించడం నిందితుడి ప్రధాన పద్ధతి.పరారీలో ఉన్న నిందితుడు సురేష్ అలియాస్ సూరజ్,నేపాల్ దేశస్థుడు.ఇతను నేపాల్ నుండి వ్యక్తులను హైదరాబాద్‌కు తీసుకువ చ్చి, ఖరీదైన విల్లాలు,ఇళ్లలో పనివాళ్లుగా పెడతా డు.తాను నియమించిన పనివాళ్ల ద్వారా,ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయాల గురించి సమాచారం సేకరించి,ఆ సమాచారం ఆధారంగా దొంగతనాలకు పాల్పడతాడు.అదే విధంగా,ప్రస్తుత నేరంలో, కరణ్ బిశ్వ కర్మ సహాయంతో,సురేష్ అలియాస్ సూరజ్ హిల్ రిడ్జ విల్లాస్‌లోని విల్లా నెం.73లో పనివాళ్లను పెట్టి,ఆ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు.కాగా ఆ విల్లాలో నివసిస్తున్న వృద్ధ దంపతులు ఈ నెల 7 వ తేదీన సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూడగా,ఒక చిన్న విగ్రహానికి అలంకరించిన బంగారు గొలుసు కనిపించకుండా పోయింది .వారి ఫిర్యాదు ఆధారంగా,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అంతే కాకుండా 8 వ తేదీన సాయంత్రం వారి కుమారుడు ఇంటికి తిరిగి వచ్చి తన వద్ద ఉన్న తాళంచెవితో ఒక లాకర్‌ను తెరిచాడు.తనిఖీ చేయగా,లాకర్ నుండి సుమారు 7--8 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు, దాదాపు 1.5 కిలోగ్రాముల వెండి ఆభరణాలు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు.ఈ సమాచారం అందిన వెంటనే,సైబరాబాద్ పోలీస్ కమిషనర్,స్పెషల్ ఆపరేషన్స్ టీమ్,క్రైమ్ టీమ్‌లు, స్థానిక పోలీసులను రంగంలోకి దించారు.పలు బృందాలు అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలపై పనిచేసి,నిందితుల కదలికలను విజయవంతంగా గుర్తించాయి.ఉత్తర ప్రదేశ్,బీహార్,ఉత్తరాఖండ్‌లకు ఆరు పోలీసు బృందాలను పంపారు. అనుమా నితుల వివరాలు,ఫోటోలను ఆయా రాష్ట్ర పోలీసు అధికారులతో పంచుకుని,వారి సహాయం కోరడం జరిగింది.నేపాలీ నేర ముఠాలను గుర్తించడం కోసం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నాయక త్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం కూడా ఈ దర్యాప్తులో తమ మద్దతును అందించింది. గచ్చిబౌలి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.నరేష్ తన బృందంతో కలిసి,రాంపూర్ జిల్లా సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ సుమేంద్ర మీనా,బిలాస్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ జీత్ సింగ్ మరియు వారి బృందం సహాయంతో,ఉత్తర ప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో బిలాస్‌పూర్ రోడ్డుపై ముగ్గురు నిందితులను విజయవంతంగా పట్టుకున్నారు. దొంగిలించబడిన ఆస్తి మొత్తం చెక్కుచెదరకుండా తిరిగి స్వాధీనం చేసుకున్నారు.నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువుల్లో సుమారు 7 కిలోల 837 గ్రాముల బంగారం,సుమారు 1361 గ్రాముల వెండి వస్తువులు,రూ. 33,170, నగదు, వారి నుంచి 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పనులు కీలకం..

### సర్పంచ్ ప్రవీణ్



**కారేపల్లి,జూన్11(సూర్యరేఖ)** అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పనులను గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ (బీటెక్) గురువారం పరిశీలించారు.పనుల నాణ్యత,కూలీల హాజరు ,పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ...గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పనులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను గ్రామంలోని కూలీలు సద్వినియోగం చేసుకుని విధిగా పనులకు హాజరుకావాలని సూచించారు.అలాగే చేపడుతున్న పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించి గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఉపాధి హామీ పనుల అమలులో పారదర్శకత,నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని,గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రతి పనిని సమర్థవంతంగా పూర్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎఫ్‌టీఈ గూగులోత్ వసంత్,మేట్ అజ్మీరా సురేష్,ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## డేటింగ్ యాప్ ద్వారా పరిచయం..

### మహిళను మోసం చేసిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్






**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)**ఇన్‌స్టాగ్రామ్,డేటింగ్ యాప్‌ల ద్వారా మహిళలకు పరిచయమై ఉద్యోగాల పేరుతో మోసాలు,దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి రూ.70వేల నగదు,బంగారు మంగళసూత్రం,టయోటా ఎటియోస్ కారు సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం..విశాఖపట్నానికి చెందిన కుడుముల పాండురంగారావు అలియాస్ సన్నీ నాయుడు సోషల్ మీడియా ద్వారా ఓ మహిళతో పరిచయం పెంచుకుని,తాను ప్రముఖ ఫిల్మ్ ప్రొడ్యూసర్ కుమారుడినని,ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు.ఈ క్రమంలో బాధితురాలి నుంచి డబ్బులు తీసుకోవడంతో పాటు,ఆమె ఇంటికి వెళ్లి బంగారు మంగళసూత్రాన్ని చోరీ చేసి పరారయ్యాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడు పాండు రంగారావుతో పాటు అతని సహచరుడు కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి చోరీ సొత్తు,నగదు,కారు,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో పరిచయమయ్యే అపరిచితులను నమ్మి వ్యక్తిగత వివరాలు,డబ్బులు ఇవ్వవద్దని,ఉద్యోగాల కోసం అధికారిక వేదికలనే ఆశ్రయించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## నేడు సమీకృత మార్కెట్ సముదాయాన్ని ప్రారంభించనున్న కలెక్టర్ ప్రియాంక




**నారాయణపేట, జూన్11( సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా కేంద్రంలో గత బీఆర్ఎస్ హయాంలో సుమారు రూ.8 కోట్లతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయాన్ని శుక్రవారం కలెక్టర్ ప్రియాంక ప్రారంభిం చిను న్నారు.రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్న మార్కెట్ ను మళ్ళీ ఉపయోగంలోకి తెనున్నారు.మార్కెట్ సేంద్రీయ కూరగాయలు, పండ్లు, పువ్వులు ఉత్పత్తులు,ఆహార ధాన్యాలు,చిరు ధాన్యాలు,మహిళా సంఘాల ఉత్పత్తులు,మిల్లెట్స్,రాగి లడ్డు,మట్టి కుండలు, దుకాణాలు ఏర్పాటు చేస్తారు.

# పది పాసైన విద్యార్థులకు ఓల్డ్ సిటి ఐటిఐ,ఎటిసిలో ప్రవేశాలు..

ఈనెల 30వ తేదీ వరకు ఆసక్తి గల విద్యార్థినీ ,
విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్న ప్రిన్సిపాల్ ఎస్.రేణుక.




**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** పాతబస్తీ బహదూర్ పురా జూపార్క్ సమీపంలోని పి.నర్సారెడ్డి కాలనీలో గల ప్రభుత్వ ఓల్డ్ సిటీ ఐటిఐ మరియు అడ్వాన్స్ డ్ ట్రైనింగ్ సెంటర్ 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు 2026-28 విద్యా సంవత్సరానికి గాను వివిధ ఇంజనీరంగ్ ,నాన్ ఇంజనీరంగ్ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.రేణుక తెలిపారు.ఆయా ట్రెడ్ లలో చేరడానికి ఆసక్తి ఉన్న విద్యార్థినీ,విద్యార్థులు ఈనెల 30వ తేదీ వరకు అడ్మిషన్ ల కోసం దరఖాస్తు చేసుకుని అవకాశం కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.కనీసం 10వ తరగతి పాసై ఆపై ఉత్తీర్ణ ఉన్న విద్యార్థులకు ఎలక్ట్రిషియన్ ,ఫిట్టర్,మోటారు మెకానిక్ వెహికల్ రెండు సంవత్సరాలు కాల వ్యవధితో కోర్స్ లు,ఏడాది కాల పరిమితి గల మెకానిక్ డిజిల్, మెకానిక్ ఆటో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కోరులు ఐటిఐలో ఉన్నాయన్నారు. ఇక అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఎటిసి)లో అడ్వాన్స్ సిఎన్ సి మెషిన్ టెక్నీషియన్,మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఆర్టిసియాన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్, బెసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానిక్), ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాకర్చరింగ్ టెక్నీషిన్ తోపాటు మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ కోర్సులలో ప్రవేశాలు కొనసాగుతున్నాయని వివరించారు.ఆసక్తి గత అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి సిద్దంగా ఉంచుకుని హెచ్ టిటిపిఎస్://ఐటిఐ.తెలంగాణ.జిఓవి.ఇన్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలను నేరుగా ఓల్డ్ సిటీ ఐటిఐ కార్యాలయంలో సంప్రదించి కావలసిన వివరాలతో పాటు సహకారం పొంద వచ్చని ఆమె పేర్కొన్నారు.

# సాగుకు సన్నద్ధం నైరుతి రాకతో పలకరించిన తొలకరి



**వికారాబాద్ :** నైరుతి రుతుపవనాల రాకతో వికారాబాద్ జిల్లాలో తొలకరి వర్షం పలుకరించింది. గత నాలుగైదు రోజులుగా పలు మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలను నాటేందుకు వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసిన రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఓ మోస్తరు వర్షం మాత్రమే కురిసింది కాబట్టి ఇప్పుడే ఎవరూ విత్తనాలను నాటవద్దని జిల్లా వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూమిలో సరిపోను పదునుంటేనే విత్తనాలు నాటాలని, సరైన పదును లేనట్లయితే మొలకెత్తిన విత్తనాలు కూడా ఎండిపోయే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రధానంగా 60 నుంచి 70 మి.మీ వర్షపాతం నమోదైన తర్వాతనే విత్తనాలను నాటితే నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తే అవకాశముంటుందని పేర్కొంటున్నారు. మరోవైపు తొందరపడి మోస్తరు వర్షానికే విత్తనాలను నాటవద్దని జిల్లా వ్యవసాయాధికారులు ఊరూరా రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలో వానకాలం సీజన్‌లో 5.89 లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. సరిపోను ఎరువులు, విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 11.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

**నకిలీ విత్తనాలతో నష్టపోకుండా చర్యలు**

నకిలీ విత్తనాలపై జిల్లా యంత్రాంగం గట్టి నిఘా పెట్టింది. ఏ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాల బారిన పడకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి ఏటా నకిలీ విత్తనాల బారిన పడి ఎంతో కొంత మంది రైతులు నష్టపోతున్న దృష్ట్యా ఈ ఏడాది ఏ ఒక్క రైతూ నష్టపోవద్దని పక్కా నిఘా పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి మండలానికి ఒక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని నియమించారు. మండల వ్యవసాయాధికారితోపాటు తహసీల్దార్, ఎస్ఐలతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయగా, ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నారు.

నకిలీ విత్తనాలపై జిల్లా రైతాంగానికి కూడా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేకంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టి, అన్ని దుకాణాల్లోనూ ప్రతిరోజూ తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలకు పూర్తిగా చెక్ పెట్టేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లా టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో భాగంగా ఇటీవల జిల్లాలో 6.7 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్ చేశారు.

**తొందరపడొద్దు**

జిల్లా రైతులెవరూ తొందరపడి ఇప్పుడే విత్తనాలను వేయొద్దు. నేలలో సరిపోను తేమ శాతం వచ్చిన తర్వాతనే విత్తనాలను నాటాలి. మరో ఒకట్రెండు మంచి వానలు కురిసిన అనంతరమే విత్తనాలను నాటాలి. ఒకవేళ ఇప్పుడే విత్తనాలను నాటితే విత్తనాలు మొలకెత్తవు. మళ్లీ విత్తనాలను నాటాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సీజన్‌లో సాగు చేసే పంటలకు సరిపడా ఎరువులు, విత్తనాలను జిల్లాలో అందుబాటులో ఉంచాం.

# ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్

సీఎం చేతుల మీదుగా ప్రారంభం
మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు..

స్థానిక ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం.






**రాజేంద్రనగర్,జూన్11(సూర్యరేఖ)** మూసి ప్రాంతం నుండి వైష్ణవి ఓవైసిస్,క్రేయాన్స్ హాస్పిటల్ మెయిన్ రోడ్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా కొనసాగుతున్నాయి.ఈ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా పరిశీలించి,ప్రజల సమస్యను తీర్చటంలో ముందు ఉన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో సుమారు రూ.4 కోట్ల నిధులు మంజూరై,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి.ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక నివాసితులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.అయితే గత రెండేళ్లుగా ఈ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోని,ఒక్కసారి కూడా సందర్శించని బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి,ప్రస్తుతం సమీపిస్తున్న రాజకీయ ఎన్నికల నేపథ్యంలో ఆకస్మికంగా ప్రాంతాన్ని సందర్శించడం ఆశ్చర్యకరంగా ఉంది.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఇప్పటికే పనులు ప్రారంభించి వేగంగా అమలు చేస్తున్న సమయంలో,పనుల స్థలాన్ని సందర్శించి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదు.ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని,సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకత్వాన్ని,ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే రాజకీయ అవకాశవాదాన్ని గుర్తించగలరని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## నారాయణపేట జిల్లాలో డీఏపీ కొరత



**నారాయణపేట, జూన్11(సూర్యరేఖ):** ఫర్టిలైజర్ దుకాణాలలో డీఏపీ కొరత వల్ల వ్యవసాయ దారులకు ప్రస్తుతం విత్తనము భూమిలో పూడిచే సమ యంలో తొలి కాలంలో నే ఈ విధంగా ఉంటే ముందు ముందు రైతు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుంది ఫర్టిలైజర్ వ్యాపారస్తులందరూ కుమ్మక్కై జిల్లాలో డీఏపీ కొరతను సృష్టిస్తున్నారు.ప్రభుత్వం ఎన్నో మార్లు అన్ని దుకాణాల్లో డిఏపి ఎరువులు రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పిన ప్రస్తుతం నారాయణపేట పట్టణ షాపులలో ఏ ఒక్క ఎరువుల షాపులో స్టాకు లేదు.ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారికి సఖియా నాయక్ కు భారతీయ కిసాన్ సంఘ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దృష్టికి తీసుకుపోవడం జరిగినది విత్తనాలు ఎరువులు సకాలంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా జిల్లాలోని ఎరువుల అమ్మే షాపులో అగ్రోస్ కేంద్రాల్లో,గ్రోమోర్ సెంటర్లో,వివిధ ఎఫ్ పీఓ సంఘాలలో,జిల్లా సహకార సంఘాలలో అన్ని మండలాల ఎరువుల దుకాణాలలో రైతులకు ఇబ్బంది పెట్టకుండా చూడాలని ఎక్కడ కూడా స్టాక్ లేదని చెప్పి బ్లాక్ మార్కెట్లో అమ్మే సదుపాయము ఉన్నందున లేక డిఏపి ఎరువులు తీసుకుంటే ఇతర ఎరువులు అంటగట్టి రైతునే మోసం చేస్తున్న దుకాణాలను దృష్టిలో పెట్టుకున్నారని ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదు భాగంగా ఏవో దివాకర్,వెంకోబా రాష్ట్ర జోనల్ కార్యదర్శి జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా సహ కార్యదర్శి ప్రభు మిస్కిన్,జిల్లా సహకార దర్శి మైపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప,ఉపాధ్యక్షుడు గొడుగు లక్ష్మీనారాయణ,పగిడి మారి మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి తదితరులు రైతుల పక్షాన వినతి పత్రం ద్వారా ఫిర్యాదులో పాల్గొనడం జరిగింది.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713